సత్కారత్నమాల

62 13020

శతకరత్నములు

(మూడవ భాగము)

ప్రకాశకులు:—

కొండపల్లి వీరవెంకయ్య

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

శతకరత్నములు

(మూడవభాగము)

పండిత మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రిగారిచే

సంగ్రథితము.

పబ్లిషరు:—

కొండపల్లి వీరవెంకయ్య

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,

రాజమండ్రి.

రాజమహేంద్రవరము:

శ్రీ సత్యానందప్రెస్‌నందు

ముద్రింపఁబడినది.

1930.

కాపీరైటు]

[వెల 1—0—0

విషయసూచిక.

1. తాడిమళ్లరాజగోపాలశతకము.
2. అచలబోధామృతమను—నామరహితాచలశతకము.
3. సాంబమూర్తిశతకము.
4. శాంతానందయోగిరామశతకము.
5. శ్రీసూర్యనారాయణశతకము.
6. నరశతకము.
7. కలువాయిశతకము.
8. రామశతకము.
9. వేణుగోపాలశతకము.
10. రుక్మిణీకల్యాణము.
11. శిఖినరసింహశతకము.
12. భర్తృహరి శృంగారశతకము.
13. సంపగిమన్నశతకము.

శతకరత్నములు.

మూడవభాగము.

తాడిమళ్ల రాజగోపాలశతకము.

———:o:———

సీ. నాధునికస్తూరినామంబు గనుగొని
కలికియెవ్వతెహానిగాగలించె
దక్కఁచునాయింటి దగ్గరరాకుండ
మాటునఁబెట్టిన మగువయెవతె
పోయియూపనుల కొప్పించినదెవ్వతె
దానికినాయుసుర్తగులుగాక
దోసముంచెన్నక దుమకులాడెవ్వతె
మన్ననగావించి మరులుగొల్పె
గీ. దానికోరికలీడేర్చు దైవమిపుడు
యెంతయూసక్తితోనున్నదింతగదవే
తరుణినీవేగియిచటికి తాడిమళ్ల
రాజగోపాలుదేగదేరాజవదన. 1

సీ. సన్నజాజులసొబగెన్న నేమిటికినా
పతినన్ను విడనాడిపల్కునపుడు
రమణిరోకృష్ణుడు రాడాయెననిమది
తల్కుచీరెయుగట్ట దలపురాదు

వనితరో నాయేదు వారాలసొమ్ముల
బరికేనిప్పను నాకుభ్రాంతిలేదు
ఆభరణాలకృతాంగినై యెనున్న
ఫలమేమికృష్ణుకు వలచిరాడు
గీ. ఎన్ని సొగసులుగలిగిన నేమిఫలము
కలికికృష్ణుడువచ్చుటగాదె సొమ్ము
తరుణినీవేగియిచటికి తాడిమళ్ల
రాజగోపాలు దేగదేరాజవదన. 2
సీ. పద్మగర్భునివాణ్ణిత బరిహారమొనరింప
వశముటేయెంతటివారికైన
జగతుడైయాబ్రిహ్మ బలవంతమునన్ను
కుత్సితుబకు నేల కూర్చెనమ్మ
వేషధారికినేను వెలదినై యుండగ
సువతిరోసంసార సుఖమెరుంగ
మునునీవిరీతు లన్నియుజూచిన
యప్పుడేగాదని చెప్పనైతి
గీ. ననుచునీవేళ నామాటలడిగిరాద
లంచినమని నిను బిలపించిటింతే
తరుణినీవేగియిచటికి తాటిమళ్ల
రాజగోపాలు దేగదేరాజవదన. 3
సీ. అతనికియేమేమి నానవాలంటివా
వేణువుదనచేత బూనినాడు
రహినొప్పశంఖచక్రంబులు గలవాడు
సఖియశ్రీవత్సలాంఛనమువాడు

కోమలినవరత్న కుండలంబులవాడు
కస్తూరితిలకము గలుగువాడు
నలినాక్షి స్త్రీలలో నవ్వుచుండెడువాడు
కమనీయజీనితి కాంతివాడు
గీ. యిన్నిసొగసులు గలిగినవనేమూ
దెలిసినవర్తమానము దేటపరచి
తరుణినీవేగియిచటికి తోడిమళ్ల
రాజగోపాలుదేగదేరాజవదన. 4

సీ. కమలాక్షియడవిలో గాయువెన్నెలరీతి
నాతడుసరసము లాడడాయె
గూరిమినాముదగూర్చు యెప్పుడైన
నింతినాకొక్కముద్దియ్యడాయె
బడతినేరమ్మని బ్రితిమాలినప్పుడైన
నగరుగంధము మేనలదడాయె
నోరాధికాయని యూహించియెప్పుడైన
బ్రీతితోనన్నుతా బిల్వడాయె
గీ. నరయనామదిజింతచే నుండజేసె
మానితంబుగ కృష్ణునిమనసురాదు
తరుణినీవేగియిచటికి తోడిమళ్ల
రాజగోపాలుదేగదేరాజవదన. 5

సీ. లంచమియ్యకనురావించ బొమ్మనివాని
నప్పుడేయేమైన నడుగనైతి
మొలకనవ్వులముద్దుమోము జూచినఅంత
నాతనిగుణములే నరయనైతి

మాతల్లిదండ్రుల మాటలాలింపక
కుటిలబుద్ధినిగూడి కొలువుపోతి
వేగిరపడినేను వేడుకొనినగాని
సవతిపోరునునే జడియనైతి
గీ. కొమ్మనాబుద్ధికేమను కొందునమ్మ
వలువుమనమాయె నోర్వనావశముగాదె
తరుణినీవేగిరంబుచటికి తాడిమళ్ల
రాజగోపాలుదేగదేరాజవదన. 6

అచలబోధామృతమను

నామరహితాచలశతకము.

—:o:—

క. శ్రీమీరయచల గురుడను
రామడుగున బుట్టినట్టిరత్నమునెపుడున్
ప్రేమతోశివరామాహ్వయు
వేసురుపూజింపుచుందు వేడుకలూరన్. 1
క. గురువర చచ్చుచుబుట్టుచు
పరిపరిబాములను జెందిపాపాత్ముడనై
నరకమునబడెడునసీ
దరిజేరిచి బ్రోవవయ్య దాక్షిణ్యనిధీ. 2
క. జననము మరణములొందక
ననయమునొకరీతినుండు నట్లుగనాకున్
ఘనమగుసద్గతి మార్గము
వినజేయుము పుణ్యపురుష వేగమెకృపతోన్. 3

క. పరిపూర్ణము బయలనగను
గురుగుహ్యమనంతమనగ గోప్యంబనగన్
తిరమనగనచలమనగను
యరయము ఇవియన్నిబ్రహ్మమంచునుమదిలో. 4

క. జననము మరణములేకను
యనయమునొకరీతినుండి యన్నియుతానై
తిరమగునది యీబయలే
పరిపూర్ణంబంచునమ్మ బాలకయింకన్. 5

క. పెరుగుట విరుగుటలేకను
పెరిగేవిరిగేటిమాయ పేరేవినకన్
కరగక చదరకవదరగ
నరయకమరియుండునదియె యచలంబగురా. 6

క. దేహమును జూచినీవతి
మోహముజెందేవునీవు మొదటిదివినుమా
దేహముకాలినమీఁదట
మోహముజెందంగగలవె ముదమునజెపుమా. 7

క. నీరూపము నీవెరిగిన
నారూపితదేహమింక నరయుటకేదీ
మారూఢిపలుకనేర్చిన
యారూఢిగజడత దేహమచలములోనన్. 8

క. ఇంతట నంతగాకను
యంతట బ్రహ్మంబెయంచు నరసినతెలివిన్
యింతైనమదినినిల్పిన
చింతబడిపోయినీవు చెడుదువుసుమ్మా. 9

క. ఘనమగు మిరముసూర్యుని
గనినీరూపమున కాంతిగడుహెచ్చుజుమీ
యనిపరిహాసమునేసితి
ననసేర్చువెల్గుతోటి నచలములోనన్. 10

క. తారకమె గురుడు దెల్పిన
నూరకముద్రలన బట్టినోంకారమునన్
సారెకుజపియించుటకును
నోరెవరికివచ్చునయ్య నూహింపువడిన్ 11

క. తానసెడివాడు యెవ్వడో
తానెరుగక మీదిమాట తలచుటతగునా
తానీయచలములోపల
తానేలేకుండబోయె తప్పకగనుమా. 12

క. తన్నెఱుగని జపమేలను
తన్నెరుగనియాత్రలేల తామసమేలా
తన్నెరుగని చమువేలను
తన్నెరుగని తత్వమేలతానెరుగుటకున్ 13

క. తానేయరిషడ్వర్గము
తానేభూతంబులైదు తనువున్ తానే
తానేమనసును బుద్ధియు
తానేయాదిత్తమందు తానెరుగవలెన్. 14

క. తానేతత్వము లన్నియు
తానేవేదంబులెల్ల తానేక్రియలున్
తానెకర్తయు కర్మయు
తానేస్త్రీరూపులన్నియు తానెరుగవలెన్. 15

క. అదినాదిదినాదనకను
అదినేనిదినేనటన్న యూశలులేకన్
మొదలుటచెదలుటలెరుగక
పదిలంబుగనుంటివేని బ్రహ్మమునీవే. 16

క. నీపలుకును నీమనసును
నీపనులును గురునివంచు నీహంసనులే
నాపకగురునికి నొసగిన
నాపరిపూర్ణంబు జూపునర్షముతోడన్. 17

క. కొందరుగురువుల మంచును
పొందుగశిష్యులకు పూర్ణబోధలు సేయన్
యుంచందు దిరుగుచుందురు
విందులుమరియారగించి వేత్తలమంచున్. 18

క. ఇందందు దిరుగువారల
డెందములల డబ్బుయందె దృష్టికొసియుండెన్
యెందైనిట్టికుచ్చిత
చందంబులదిరుగువారు సాధులెజెపుమా. 19

క. ఈ మతులుకొందరు గురువులు
సమభావమంచు శిష్యసంపన్నులకున్
తమనోటియెంగిలన్నము
మమతతొతినుడంచుబెట్టు మాయాస్పదులై. 20

క. మరియున్‌కొందరు గురువులు
పరిపూర్ణులుతమ్ముజూపి ప్రస్థాపింపన్
మరియాదదక్కించని
నెరిగేమియు బల్కకుందురెంతోనిష్టన్. 21

క. మరియుఁ గొందరు గురువులు
గురులకుపరిచర్యజేసి గోప్యంబగునా
పరిపూర్ణబోధవడసిన
నరులకెమోక్షంబటంచు నందుసుమ్మా. 22

క. ఇనుజూడనేగిచీకటి
గనుగొనిందైన లేనికరణినిభువిలో
ఘనమతిమంతుడు శిష్యుడు
తనగురునిగాంచినంత తానేబ్రోవున్. 23

క. గురుడును పామరనరుడును
నరయగనొకరీతినుండు నజ్ఞానమునన్
వరచక్కెరకప్పురములు
పరికింపగనొక్కరూపుపనిభేదంబుల్. 24

క. తానేగురుడునుశిష్యుడు
తానేశాస్త్రంబులెల్ల తానేశ్రుతులుఁ
తానేయుక్తులుశక్తులు
తానేతనరూపులేని ధన్యుడుసుమీ. 25

క. తానే నీవును నేనును
తానేతగచక్రవర్తి తానేరాజున్
తానేమంత్రులు భటులును
తానేసర్వంబటంచు తానెరుగవలెఁ. 26

క. సాధనములేనిబోధని
సాధులుపెక్కండ్రు దీనిసాధించిరియే
సాధనలబ్బిన నచలము
సాధింపగజాలవీవు సమరసబుద్ధిఁ. 27

క. తరమాతన రూపముగన
తరమాబ్రహ్మంబునందు తాననిపల్కన్
తరమాహంసను గనుగొన
తరమాసద్గురుని మహిమతానెరుగుటకున్. 28

క. తననామరూప నటనలు
ఘనమగు మాబయలునందు కనబడెనేనిన్
తనుబ్రహ్మననుట జెల్లును
కనవినలేనట్టివానికగునేబల్కన్ 29

క. నేనాబ్రహ్మనటంచును
యేనాడిలదెలిసినావొ యికయంతటితో
నీనామరూపనటనలు
యానాడేసున్నసుమ్మి యచలమునందున్. 30

క. పరిపూర్ణమంత దెలిపెడి
పరియంతము గురునికెంతొ భక్తుండనుచున్
తరువాతగురునిగాంచని
నరుడేపరిపూర్ణుడనుచు నమ్ముము వత్సా. 31

క. పరిపూర్ణభావయుతుడని
గురుతేమియులేనివాడె గురువరుడగుయా
నరులెట్లు నెరుగజాలుదు
రరయంగను వెల్గుజూడ రాతిరితరమా 32

క. అబ్బురమగు పరిపూర్ణము
నిబ్బరముగ గురుడు దెల్పనికయంతటితో
శెబ్బరగుమేను జగములు
నెబ్బంగిని నెరుగబోకు నీబయలందున్. 33

క. రాఁగల వ్రుకీడ మేలులు
పోఁగలవ్రుతమంత తామె పోడిమిచెడియీా
రాఁగద్వేషము లేలను
కాఁగలకార్యంబుజూడు కడుశీఘ్రమునన్. 34

క నేనున్న నుధనముండును
నేనే లేకుండబోతె నేదికధనమా
నేననుటమాయయేఁగ
నేనుమాయెమిలేదు నీబయలందున్. 35

సాంబమూర్తిశతకము.

:o:

సీ. శ్రీపార్వతీమనశ్చిన్మయాంభోజాతసతత
చరద్భృంగ చారుమూర్తి
సరసీరుహాసన స్వారాజరాణ్ముఖ్య
సకలాదితేయ వాంఛాసుపూర్తి
సర్వచరాచరఖర్వవిస్ఫూర్జిత
భక్తపాలన ఘనభవ్యకీర్తి
భవదీయపదపద్మ భజనతత్పరచిత్త
భక్తపాలన ఘనభవ్యకీర్తి
గీ. యసమసురవైరి దితిజరాజసమర్తి
సదమలాఖిలముని రాజహృదయవర్తి
చెలఁగుకృపతోడ మమ్ముఁరక్షించుకీర్తి
సంతతాహృతసుజనార్తి సాంబమూర్తి. 1

సీ. శ్రీకరబహువిధ శ్రేయోంచితాకర
పరిపాలితామరభక్తనికర
సకలగుణోత్తర సత్కంజదినకర
శరదుజ్జ్వలాంబుద పురపురహర
సజ్జనావనపరసంతతహితకర
మౌళీకృతసుధాసమంచితకర
భక్తారిసంహార భక్తవశంకర
శంకరిసన్మునిజనశుభకర
గీ. నిన్ను సతతంబు నమ్మితినిర్మలాత్మ
కానకావుము మమ్ము సత్కరుణమీఱ
భక్తవరదుఁడవీవు నేభక్తనరుఁడ
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 2
సీ. కుండలాజ్ఞేయించుకొంటిని జెవులను
నివిదాల్పఁగుట్లు నేనెట్లుదెత్తు
మాధూకరంబెత్తి సాధించితినివిద్య
శాస్త్రపద్ధతుల నెచ్చటనుదెత్తు
నాభరణంబుల నన్నియుంచితిఁగాని
తొడఁదినరూపమొక్కడనుదెత్తుఁ
గలబుద్ధులన్నియుఁ గఱపినేఁగాని
యెంతయుసన్మతి యెట్లుదెత్తు
గీ. ననినయట్టులనల్పున కవనినాథు
చెంతనుద్యోగమబ్బినఁ జెడుగుణములె
కానిమంచిగుణంబులు గలుగునెట్లు
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 3

సీ. నీచాత్మునర్థంబు యాచించుకన్నను
ప్రథితాత్ముచే నల్కపడుట మేలు
అన్యులమతిఁ గోరు కన్యఁగల్గుటకన్న
క్షితిమీఁదన వివాహితయె మేలు
తనమేలు నోర్వని యనుజులుండుటకన్న
నసహిష్ణులౌ నన్యులైన మేలు
ధనమున్న దుష్పాత్ర వినియోగమగుకన్న
నరయఁగా నిర్ధనుండైన మేలు
గీ. ప్రజలఁ బ్రోవని నృపుకన్నఁ బరుఁడు మేలు
అల్పుఁడౌ మంత్రికన్న లేనతుఁడు మేలు
లేత యధికారికన్న బంట్రోతు మేలు
సంతతాహృతసుజనార్తి సాంబమూర్తి. 4

సీ. చిన్నధికారంబుఁ జేయు నల్పుండును
బెద్దయు నేకీభవించెనేని
బానిసెపనిఁ జేయు పౌరుషహీనుండుఁ
బెద్దయు నేకీభవించెనేని
నుల్లిపాయమ్ముక యూరూరఁ దిరిగెడు
వాఁడును వీఁడును గూడెనేని
నింటిలో దనకాంత కిష్టుఁడైనట్టియ
వ్వాఁడును వీఁడును గూడెనేనిఁ
గీ. బ్రజలనఁగదగిన ప్రజలకుఁ బ్రబలుసుఖముఁ
బ్రభువునకుఁ గల్గు లాభంబుఁ బ్రబలియశము
నితనికి ఘటిల్లు ప్రతిభయు నేమి చెప్ప
సంతతాహృతసుజనార్తి సాంబమూర్తి. 5

సీ. అధికారమదమున బధిరాంధతలుగల్గి
మూఁదమందసహజంబ కదమఱివిను
సభలోనఁగూర్చుండి సభ్యులనాడుచు
నితరులనెన్నుచు నెన్నఁబడుచు
నతివాక్ప్రగల్భంబు లాడుచునిటునటుదిరుగుచు
నధికారతృప్తిఁగొనుచు
వెధవలెక్కలటంచు విసుగుచుఁదమకిచ్చు
నట్టివి వెధవలె? యనఁగఁబడుచు
గీ. మఱియుఁగొందఱుదూసెన శిరమువంచుకొనుచుఁ
గొలువుండునధికారిత్రోసియంపు
జెడిబ్రతికినట్టివాఁడని చెప్పవలదె
సంతతాహ్వాతసుజనార్తిసాంబమూర్తి. 6
సీ. జననీజనకులకు సత్కీర్తిఁదేనట్టి
కొడుకుగాఁడతఁడు తుందుడుకుకాని
సత్కార్యమొనరింప సంతోషపడనట్టి
జనుఁడుగాఁడతఁడు దుర్జనుఁడకాని
విద్యావిహీనుఁడై యుద్యోగియగువాఁడు
పశువె? కాదఱుకాళ్ళపశువుకాని
న్యాయకార్యంబు నన్యాయంబుగాఁ
జేయునధికారి కాడధికారికాని
గీ. యిట్టిజనములు పుడమిపైఁబుట్టనేల?
పుట్టినీభక్తులను బాధపెట్టనేల?
పెట్టిభవదీయకోపాగ్నిగిట్టరేల?
సంతతాహ్వాతసుజనార్తిసాంబమూర్తి. 7

సీ. తల్లికిఁదండ్రికి దగుకీర్తిఁదేకుంటె
నున్నట్టులుంచిన నొక్కమేలు
సత్కార్యమొనరింప సంతోషపడకుంటె
నుర్విఁజెఱుపకున్న నొక్కమేలు
విద్యాప్రసంగముల్విన దెల్విలేకుంటె
నుద్యోగికాకున్న నొక్కమేలు
న్యాయవిచారణఁ జేయఁగాలేకుంటెఁ
జక్కనుపేక్షింప నొక్కమేలు
గీ. ఇన్నిమేళ్లువిచారించి యేజనుండు
కంటకుఁడుగాక సన్నుతింగాంచునేని
తెల్విగలసజ్జనుండని తెలియవలయు
సంతతాహ్వృతసుజనార్తిస్తాంబమూర్తి. 8

సీ. తప్పునృష్టులొనర్చి తలవంపుపడుకంటె
నింటింట యాచించుకొంటమేలు
కడపటనన్నృతవాక్యంబు లాడుటకంటె
జాలలేనని బ్రతిమాలమేలు
తాబెదారునితోడఁ దగినవైరముకంటెఁ
బలుపురువెట్టు ఛీవాట్లుమేలు
ధనికుఁడైయుండి యధర్మాత్ముఁడగుకంటె
నవనిపై నిఁదరిద్రుఁడైనమేలు
గీ. ఒకనిపైఁగిన్కనొకరిని వికలపఱచు
వానికంటెను దాసినైనను మేలు
చాడిఁజెప్పుటకంటెను జలముమేలు
సంతతాహ్వృతసుజనార్తిస్తాంబమూర్తి. 9

సీ. సంకరజాతులు సభఁబూజ్యులై యుండి
ఱుత్తమకులజులు రిత్తపడిరి
శాలిధాన్యముల్దిని చపలులై యుండెడి
వారలుపూర్ణాధికారులైరి
పల్లెలువెంబడిఁబడి జీవనముఁజేయు
జనులుమహారాజ సచివులైరి
చెవులలోఁగలమంచి చెలఁగెడివారలు
సంతర్పణాలవెంటఁ జనుచునుండి
గీ. రహాహకల్యాది సకలవర్ణాశ్రమంపు
ధర్మములుపోయి జనులన్యకర్ములైరి
ముందెటులనౌనొకద భక్తిముక్తిదాయి
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 10
సీ. చిననాటినుండియుఁ దనయింటివస్తువుల్
గొనిపోయియమ్మక కొంతడబ్బు
తెప్పసృష్టిలోనర్చి తలసంపులకునోర్చి
కూటసాక్ష్యముఁబల్కి కొంతడబ్బు
పదియిచ్చినూటికిఁ బత్రముల్వ్రాయించు
కొనిపుచ్చుకొనినట్టి కొంతడబ్బు
చెమునడవడిచేత సిగ్గరిలంజల
కొన్నివస్తువులమ్మి కొంతడబ్బు
గీ. కూడబెట్టకమతిమంచి గుడ్డకొనక
జ్యేష్ఠులసుఖంబు నోర్వక చెరుచుమనుజుఁ
డుండెనేమి? గాడాగ్నిచే మండెనేమి?
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 11

సీ. జరుగునట్టికొలంది యురువటియుండుట
చదివునకొలఁది నిస్సంగుఁడగుట
ధనవృద్ధికొలఁదిని ధర్మంబుసేయుట
జ్ఞాతిబాధకొలంది శాంతుఁడగుట
యధికారముకొలంది న్యాయంబుబూనుట
పొగడుఁకొలంది సమ్మదమువిడుట
పేర్మించుకొలఁదిని బిగియకయుండుట
చనువిచ్చుడికొలంది సభయుడగుట

గీ. యననుభావ్యములైన దద్వృత్త్యయములఁ
బూనకుండుటతగుసాధ్యమెవరకు
భక్తవాంఛానుపూర్తి సోభవ్యకీర్తి
సంతతాహ్లాతసుజనార్తిసాంబమూర్తి. 12

సీ. పూటకూటికిలేక పొరుగూళ్ళఁకేగుచు
జెలిమిచుట్టఱికముల్ చేసికొనుచు
సత్రంబులందు విచిత్రవైఖరితోడఁ
బాచకులకుఁదోషు పాటుపడుచు
గొప్పయుద్యోగుల కొంపలఁగలయట్టి
పనులుచేయుచుఁజాలఁ జనువుఁగొనుచు
సంతర్పణంబుల సహకారమొనరించి
గాడిపాత్ర్యలచెంతఁ గడిఁగుడుచుచు

గీ. జెలఁగిమీసలదువ్వుచు సిగ్గుమాలి
తిరుగువారలనెట్టనితీర్చవచ్చు
భక్తవాంఛానుపూర్తియోభవ్యకీర్తి
సంతతాహ్లాతసుజననార్తిపాఁబమూర్తి॥ 13

సీ॥ కామినిభర్తతోఁ గయ్యంబులాడుట
పుత్రుఁడుతండ్రితోఁ బోరుగొనుట
బంటునృపపతితోడఁ బంతంబులాడుట
నీచుడధికుతోడ నేస్తపడుట
గురువునుశిష్యుండు పరిహాసమాడుట
దాసిపోసకుతోడఁ దగవుపడుట
రాజాధికారి ప్రల్లదములాలించుట
ప్రగ్గడల్ప్రజలవైరంబుఁ గొనుట
గీ. లంచమధికాధికారి గ్రహించుటయును
కూటసాక్ష్యంబులివ్వఁగాఁ గూడికొనుట
దలఁపవచ్చును గలికాలధర్మములుగ
సంతతాహ్వాతిసుజనార్తిసాంబమూర్తి. 14

సీ. ఇలువెళ్ళినీకార్యమేను సేసెదనంచు
నమ్మించి చెడఁదీయు నరుఁడొకండు
దానుచేసినయట్టి తగుశాసనంబును
వేఱుగామార్చెడి వీరుఁడొకఁడు
నొకభంగికార్యమందొనరించు తీర్పువే
ఱొకనికిఁగాదనుచుండు నొకఁడు
నీవాచరించినట్లేను జేసితిఁగాని
న్యాయంబుఁ జూడలేదనునొకండు
గీ. నిట్టిపావుల కధికారమిచ్చినీవు
నీదుప్రారబ్ధమనెదవు నీలకంఠ
భక్తబాధలకును గూల్పశక్తిలేదె?
సంతతాహ్వాతసునార్తిసాంబమూర్తి. 15

సీ. సభలోనఁగననొక్క సజ్జనుండుండెనా
తత్సభాపతికి మోదంబుగల్గు
బుత్రులలోనొక్క పుణ్యాత్ముఁడుండెనా
తల్లిదండ్రుల తపంబుల్లసిల్లు
గ్రామంబులోసదా శ్రీమంతుఁడుండెనా
గ్రామస్థులకును సౌఖ్యంబుగల్గు
భోష్యులలోమంత్రి బుద్ధిగనుండెనా
రాజునకును యశోరాజికల్గు

గీ. గాకయన్యవిధంబుగఁ గల్గెనేని
నన్నివిధముల కష్టంబులందఱకును
ననుభవంబులై వేఱునేననగనేల
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 16

సీ. అరుణోదయస్నానమాదులు నిత్యంబుఁ
జేసినబ్రాహ్మణుల్ సేయవలయు
వేదవేదాంగప్రవీణ శాస్త్రార్థముల్
చెప్పినబ్రాహ్మణుల్ చెప్పవలయు
సవనాదిసత్క్రియా ప్రవితతుల్సద్భక్తిఁ
జేసినబ్రాహ్మణుల్ సేయవలయు
బంచాక్షరీమంత్ర పఠనంబుసతతంబుఁ
జేసినబ్రాహ్మణుల్ సేయవలయు

గీ. గాకయితరుల కలవియేలోకమందు
నెంతధనమున్న దోర్బలమెంతయున్న
మౌళిధృతచంద్ర కారుణ్య మహిమసాంద్ర
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 17

సీ. శరణాగతత్రాణ బిరుదుధరింపంగఁ
బూనినక్షత్రియుల్పూనవలెను
ఘనబలోజ్వలశత్రుల శత్రుకాండంబు ఖండింపఁ
జేసినక్షత్రియుల్సేయవలెను
కృపతోడబ్రాహ్మణశ్రేణికి క్షేత్రంబు
లిచ్చినక్షత్రియులివ్వవలెను
దేవాలయాదిగ దివ్యసంస్థానముల్
నిల్పినక్షత్రియుల్నిల్పవలెను
గీ. సాహసాంచితశూర సంస్తవ్యగుణవి
హీనులై నట్టియితరుల కెట్లుగలుగుఁ
గరధృతకురంగకారుణ్య కనదపాంగ
సంతతాహ్లాదసునార్తిసాంబమూర్తి. 18

సీ. ఆర్జనాకార్యం నార్జవంబుననైనఁ
జేసిననూరుజుల్ సేయవలెను
ధర్మకార్యముసద్భక్తి తాత్పర్యులై
చేసినవైశ్యులు సేయవలెను
బ్రాహ్మణసంతృప్తి బహువిధంబులుగాఁగఁ
జేసినఁగోమట్లు సేయవలెను
పరధనముహరించి వ్యవహారమునఁ
గాలుసాఁచిన బేరులుసాఁచవలెను
గీ. గాకయితరుల కెన్నియుగల్గియున్నఁ
జేయఁగాలేరుబుద్ధి విశిష్టులైన
మౌళిధృతగంగ సంతతమాన్యసంగ
సంతతాహ్లాదసుజనార్తిసాంబమూర్తి. 19

సీ. ఊసరక్షేత్రమే నొప్పఁబఱచిసాఁగుఁ
చేసినకూడ్రులు సేయవలయు
నొకపంటకాకుండ సకలంబుఫలియింప
నూడ్చినబాదజులూడ్చవలయు
దధ్యాదివస్తువుల్తగ నమ్మికొండబుఁ
గూర్చినఁజరణ జుల్గూర్చవలయు
దనబంధువులనైఁ దగువేళనన్యథా
యెంచినఁ గాపులెయెంచవలయు
గీ. నెంతకష్టపుపనియైననింతలోనఁ
జేయఁదలచిన నశుచులు సేయవలయు
శాలదాభ్రనిభాంగమూర్జ్జనవిభంగ
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 20

సీ. నీతిప్రసంగముల్నేర్వకదుష్టుల
మంత్రమ్ముల్వినిమెడి మంత్రివరులు
బంట్రోతునమ్మక బానిసెనమ్మక
డబ్బేప్రధానమౌ ఠాణెదార్లుఁ
గరణాలపోకగడ్డిపరకకయి
పీకులాడెడి యినస్పెక్టర్లును
నదివ్రాయుఁడిది వ్రాయుఁడనుచుఁజెప్పిన వ్రాయ
లేనని చెప్పెడి లేఖకలును
గీ. నాజ్ఞమన్నించితిరుగని యట్టిభటులుఁ
గాగితాల్దీసివేయు రికార్డుదార్లుఁ
గలుగునృపుసౌఖ్యమే మనఁగలదుచెపుమ
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 21

సీ. క్షితినైన నపనిఁగూర్చి చింతింపవలవదు
చెడుకార్యమింతైనఁ జేయవలదు
దన్యాయముగ విత్తమార్జింపవలవదు
ధనముధర్మములేక దాచవలదు
సదపకారం బెప్డు సలుపంగవల్వదు
పరులవృద్ధికి దుఃఖపడఁగవలదు
ధనవంతుడనని మత్తతనుండఁగావల్వ
దేలికకెగ్గెన్నఁడెన్నవలదు
గీ. మాన్యజనముల మన్నింపమానవలదు
మదినినుబత్తివేడంగ మఱువవలదు
భక్తశాత్రవశోషయో భక్తపోష
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 22
సీ. కరణంబుబహు జనాక్రందుండుకారాదు
మున్సబులంచంబు ముట్టరాదు.
పీకులాడెడి యినస్పెక్టరుండఁగరాదు
పగబూను తాణెదార్తగలరాదు
తగిలితెమ్మను గుమస్తాలుగల్గఁగరాదు
నీతిలేనిప్రధాని నిలుపరాదు
చెడుగువినుతహాశ్శీల్దారుకారాదు
బహుబుద్ధియగు మహీపతియుఁగూడ
గీ. చింతయైనను బ్రజలకు నంతసుఖము
గల్గునని చెప్పవచ్చు నిక్కముగఁ బుడమి
సాయకీకృతలక్ష్మీశ జగదధీశ
సంతతాహృతసుజనార్తిసాంబమూర్తి. 23

సీ. నిత్యవ్రతంబుగా సత్యవాక్యముచేత
సజ్జనప్రియముగా జరుగువాఁడు
ధర్మంబులంచు స్వధర్మముల్ విడువక
నిరతంబుజేయుచు నెగడువాఁడు
కార్యంబులనుచు సత్కార్యముల్మఱువక
చేయుచునిత్యంబుఁ జెలఁగువాఁడు
రాజకార్యములని రాజకార్యంబుల
మంత్రివైదుర్వృత్తి మఱలువాఁడు
గీ. మంత్రిచెంత దురుక్తుల మఱచువాఁడు
నిజముఁబరికించి శాసింపనేర్చువాఁడు
నయవిదులటంచుఁ బుడమినెన్నంగవచ్చు
సంతతాహ్వాతసుజనార్తిసాంబమూర్తి. 24

సీ. మాదిగగూడెంబు మఱఁగినవేఁపియుఁ
బొరిగిండ్లమఱఁగిన పువ్వుబోఁడి
గర్భయాచనసేయఁగా మఱఁగినవాఁడు
ఇంటింటయాచింప నేఁగువాఁడు
పొరుగిండ్లభోజనంబు నరుచిఁగొనువాఁడు
సత్రంబుల భుజింపసాఁగువాఁడు
పైతృకంబుల నలవాటుపడినవాఁడు
పిండంబులను దినుచుండువాఁడు
గీ. మంత్రితోలంచము గ్రహించమఱుగువాఁడు
దప్పుసాక్ష్యంబులనవెంటఁ దవులువాఁడు
మానఁగాలేరు గదయెన్ని మతులువినిన
సంతతాహ్వాతసుజనార్తిసాంబమూర్తి. 25

సీ. మంగళంబగునీకు గంగధరాజయ
మంగళంబులునీదు మానినులకు
మంగళమ్ములునీకు మారయుగ్మమునకు
మంగళము వృషతురంగమునకు
మంగళమ్ములు నీప్రమథగణంబులకునుబహు
మంగళమ్ములు నీభక్తులకును
మంగళంబగు నీదుమహాళికిమతిబహు
మంగళావళులసి మాలికలకు
గీ. మంగళంబగునీదు కురంగమునకు
మంగళంబులఁగొని మేలొసంగుమయ్య
ప్రమథగణపాలపాలిత భక్తజాల
సంతతాహ్వృతసుజనార్తిసాంబమూర్తి. 26

శాంతానందయోగిరామశతకము.

:O:

క. శ్రీరామనీదుమంత్రము
పారాయణసేయువారి పాలనభీమా
మేరుసమధీరరామా
కూరిమినీదాసునేలు గురువరరామా. 1

క. వేదాంతవేద్యుఁడనుచును
వేదాదిశ్రుతులునిన్ను వేట్కనుబొగడన్
మోదమునగను నెరనమ్మితి
భూదరవేగమున నన్నుబ్రోవుమురామా. 2

క. యోగిధ్యాన పదాంబుజ
రాగద్వేషాదిరహిత రావణహరణా
సాగరమద సంహరణా
యోగంబున వరములిమ్ము వేడగ రామా. 3

క. మతిహీనులయిన మనుజుల
హితవుగ గతియనుచు నమ్మి వెతపడు టేలా
పతితాత్మపావనా విను
సతతము నేలుటకునీవె సద్గురు రామా. 4

క. చదువని మూర్ఖులసంగతి
యధములకే యగునుగాని యార్యులకగునా
పదపడిమూర్ఖులసంగతి
బధిరులకగు విశ్వసింప ప్రవిమలరామా. 5

క. చోరునికి లేదు దైవము
జారిణికిని లేదువట్టి జగతిని నరయన్
గూ్రరినికి లేదు కీర్తియు
శౌరిని బొగడకను లేదు సద్గతి రామా. 6

క. బాలులకు బలము విద్యయు
గాలునికిన్ బలము ఖలుల ఖండించుటయున్
శాలలకు బలము నీడయు
బూలకు బరిమళము బలము పొందుగ రామా. 7

క. బీదలకు నాసబెట్టుట
సాధులపై చలముపూని సాధించుటయున్
వేదాంతుల దూరుటయును
గాదలపడి చేయుటకొరకు ఖలులిల రామా. 8

క. శాంతంబే సత్సాధన
శాంతంబేసకలసుఖము సమకూర్చదగన్
శాంతంబే సద్గతియగు
శాంతంబున బెనగువారు సరసులురామా. 9

క. ధనమార్జించిన నరులకు
ఘనముగ సుజ్ఞానమున్న గలిగిన ధరలో
జనకామలతత్సముఁడని
జనులందరు పొగడగలరు జానకిరామా. 10

క. తన్నాశ్రయించువానికి
మన్ననగా సుంతయైన మరినివ్వదగున్
దిన్నగ రేపనుమాపను
దున్నలుసత్కీర్తినొంద దూరమురామా. 11

క. ఆశయెయిహ పరదుఃఖం
బాశయెయదుపాశమగును యవనీస్థలిలో
నాశజనన కారణమగు
నాశయెనిను దెలియనివ్వదాత్మారామా. 12

క. తుచ్ఛసుఖంబున కొడబడి
హెచ్చగనీదివ్యమహిమ యెరుగకభూమిన్
చిచ్చునబడు మిడుతలవలె
చచ్చిననరులెందరనిన సద్గురురామా. 13

క. సంపదలు శాశ్వతంబని
సొంపునమరి త్రుళ్లుచుందు రంతలకడకున్
ఇంపొంది యముగబోయిన
తెంపునసిరినోడితనుచు దెప్పనురామా. 14

క. సిరులేగతియను నరులకు
నరుదుగనినుగానవశమె నవనినరయన్
మరిపెక్కుభ్రమల విడుతురె
నిరుపమమగుభక్తినుండ నేర్తురెరామా. 15

క. రాజులబేదరికంబున
రాజిల్లుచునున్న గాని రసికత తెగునా
జాజులుచెట్టుగ వ్రాలిన
రాజులకని మానగలరెంఘుకులరామా. 16

క. తత్వంబుదగును యోగికి
సత్వమురాజసముదగును సరసనృపతికిన్
సత్వముకాఁసితమనము
సత్యాత్ములకెల్లదగును సరవిగరామా. 17

క. రానిదిరాదని యెరుగుచు
బోనిదిబోధనుచు నెరిగిపూనికతోడన్
మాననిభేదము నొందుట
మానుగనినుగాననట్టి మాయయురామా. 18

క. సతిసుతులు సకలజనులును
హితవుగతనవెంబడిగను నేతేరహహా
మతినమ్మి మోసపోయెడి
పతితులునసుగనుటయరుదు ప్రవిమలరామా. 19

క. ఇత్తురుప్రాణంబెరుగక
యత్తురుకర్మాధికార వర్తసకెల్లన్
దొత్తువలెనొగ్గియిత్తురు
నిత్యాత్ములఁదెలసియిడరు నెనరునరామా. 20

క. మాటకుముందర జొరబడి
మేటిగాదానుండుకొరకు మేదినిలోనన్
దాటోటుమాటలాడెడు
బూటకులకుముక్తిలేదు పొందుగరామా. 21

క. వితరణమెరుగని దానము
వితరణతానెరుగలేని వీరత్వంబున్
వితరణగదెలసి జూడన
వితరణయగుకూలసమ్మ విధమగురామా. 22

క. ప్రొద్దునునిద్దురలేచియు
శ్రద్ధగలౌకికవృత్తి సాహసుడగుచున్
బద్ధుండై వేదాంతుల
వద్దనుదా బెద్దియనుచు వదరునురామా. 23

క. కఫ్రులకునివ్వని దాతలగొ
రవమెట్లున్న మృత్యుఘటదీపంబౌ
కవిశింహములకు నొసంగిన
భువిగాజులకుప్పెరీతి పోలికరామా. 24

క. వనితలచేశృంగారము
వనితలచేగలుగుకీర్తి వంశంబునకున్
వనితలచేనపవాదము
వనితలచేజెడును తెలివివసుధనురామా. 25

క. పట్టెడునామముతీర్చున
మట్టింతయులేకబూదిమై బూసుకొనన్
పట్టిదియగునిను మనమున
పట్టగనట్టిచపలపరులకురామా. 26

క. ఎంగిలికూటికి దిరుగుచు
గొంగునబిచ్చంబు నెత్తుకొను బీదలకున్
బంగారుమిగుల గలిగిన
బొంగుచుధర్మములు మరచిపోదురు రామా. 27

క. సుజ్ఞానియె బ్రాహ్మణుఁడగు
నజ్ఞానియెశూద్రుఁడగును నవనినినరయఁగ
ప్రజ్ఞానబ్రహ్మంబని
సుజ్ఞానశ్రుతులు బలుసూటిగ రామా. 28

క. ధరభోగము స్వర్గముచే
బరభోగము బ్రహ్మవిద్యబాగుగనరయన్
దొరకొనిరెండును గలిగిన
నరుఁడేశ్రీహరియటంచు నమ్ముదు రామా. 29

క. సాధుజనసమ్మతంబుగ
నీధరలోధనముగూర్చి నింపలరంగా
బీదలకుపకారంబుగ
నాధారము జేయువాఁడు సభవ్యుఁడు రామా. 30

క. కొండెములు చెప్పువానిని
పండితులనునిందఁజేయు పాపపునరులన్
కండలుదాచెడి బంటును
దండించును యముఁడు వడిగదగినటు రామా. 31

క. మాటకు పనసత్యంబగు
బాటకుపసమిగురవల ప్రబలతతెలియఁగ
గోటకుబసయగు బురుజులు
కూటికిపనశాఖఘృతము గురువర రామా. 32

క. వెన్నెలకందమ పున్నమ
కన్నులకందంబుజూపు కనుటయుమిగులఁ
కన్నెలకందము సుగుణము
వెన్నులకందంబుజొన్న వేడుకరామా. 33

క. మాట్లాడనేర్పుగలిగిన
పోట్లాటలుగలుగవెపుడు పొందుగసరయన్
మాట్లాడ నేరకున్నను
పోట్లాటకుమూలమౌను పొలుపుగరామా. 34

క. పీడన్‌దగుపాపాత్ముల
గూడఁదగుభక్తిజనుల గోర్కెలుదీరఁ
వేడందగువైకుంఠుని
నూడద్దగుద్రోహబుద్ధినొప్పగరామా. 35

క. అభయప్రదానుఁడనుచును
విభవంబుగనిన్ను వేడి వెతలునుమానఁ
సభయముచేకొని బ్రతికిన
ప్రభువైనవిభీషణునిదె భాగ్యమురామా. 36

క. తనయుని సద్వర్తనగని
యనవుగబదియారునేడు నరిగినపిదపన్
తనవెనుకబ్రతుకుదృతిగని
అనవుగపెండిలినిజేయు నందమురామా. 37

క. తానేర్చినట్టివిద్యను
మానకయభివృద్ధిజేయు మహిపరులిలనా
మానవునిగనెను జనులకు
నానందముగానుదోచు నంతటరామా. 38

క. యేలుచురాజులు భూమిని
గూలంగాతృణములైన కొనిచననెరుగర్
మేలునుకీర్త్యపకీర్తులు
చాలందృఢముగనునిలచె జగతినిరామా. 39

క. అన్నముపెట్టనిసతియు
సున్నములేనట్టివిడెము చూడనికన్నుల్
మన్ననయు నరయధాత్రిని
పన్నుగనుడువుటకు ఫలముపావనరామా. 40

శ్రీ సూర్యనారాయణశతకము.

:o:

శా. శ్రీమత్పంకజమిత్ర శాత్రవహరా శ్రేయస్కరాభాస్కరా
సామాదిస్తుతపాదపద్మ శుభదాఛాయామనోవల్లభా
కామారిప్రియవంద్య భక్తజనసంగాముక్తిమార్గప్రదా
క్షేమారోగ్యఫలప్రదాననిపుణా శ్రీసూర్యనారాయణా. 1

శా. శ్రీమద్వర్తులమండలాంతరల సత్సింహాసనాధీశగో
ధూమాతిప్రియలోకకారణవి నిర్ధూతాశ్రితాఘౌఘచి
ద్భామానందకరా సహస్రకిరణాపూర్ణప్రతాపోగ్రని
స్సీమాత్యద్భుతసద్గుణాసకరుణా శ్రీసూర్యనారాయణా. 2

శా. నీవేతల్లివిదండ్రివిష్ణుఁడవు మన్నింపంగురూత్తంసరుం
డీవేనాకిలదోడునీడ మతియున్నీవేవిపద్బాంధవుం
డీవేనాయిలవేల్పువంచుమదిలో నేనెంతువేయేల
నాజీవాధారము నీవకావదగవే శ్రీసూర్యనారాయణా. 3

శా. చేతఃపద్మమునందుఁ జేర్చి నినునే సేవింతు లోకైకవి
ఖ్యాతాదివ్యసువర్ణగాత్ర నిగమాకారాగ్రహాశాజగ
ద్ధ్యాతాళుల్ గనుస్తినొంద నటనద్దోర్భిధాకృతిన్వల్గుదా
శ్రీతత్త్వార్థరహస్యసారసగుణా శ్రీసూర్యనారాయణా. 4

శా. కావంబ్రోవఁగఁ గర్తనీవనుచు శంకావర్తనల్మాని నా
భావంబందు దలంచి సారమతమే ప్రామాణ్యమంచున్ మదిన్
భావింతున్ బ్రణుతింతు నెంతువరు సంప్రార్థింతు బూజింతు నే
సేవింతుం బలుమారు బ్రోవగదవే శ్రీసూర్యనారాయణా. 5

శా. బ్రహ్మవిష్ణుశివస్వరూపసుకలా ప్రత్యక్షదేవాకస
ద్బ్రహ్మండగ్రహగోళ దీపకళికాభాస్వత్ప్రభామండలా
బ్రహ్మాండప్రకరాత్తలోక భరణాపాపోగ్రమత్తేభ రా
ట్సింహాకారయపారవార్ధికరుణా శ్రీసూర్యనారాయణా. 6

శా. ప్రాతఃకాలమునందె వండయిన సద్భక్తిం గృతస్నాతులై
దాతాంతఃకరణైక నిష్ఠతములై దండప్రణామంబులం
జేతుల్మోడ్చి నుతుల్పఠింపుచు మిమున్ సేవించినం జాలదే
సేతుస్నానఫలంబు వేరెకలదా శ్రీసూర్యనారాయణా. 7

శా. అంతా భానుమయమ్మటంచు నినులోకాంతర్బహిశ్చక్షురే
స్వాంతంబందుఁదలంపక న్యతరదేవభ్రాంతులై మూర్ఖకుల్
చింతారత్నము మానిగవ్వల నొగిం జేకొన్న చందంబుగా
జింతింపన్ ఫలమేమి కల్పశతము ల్శ్రీసూర్యనారాయణా. 8

శా. ఛాయావల్లభ నీసుతుండనను విశ్వాసంబుతో జూచినా
కాయక్లేశభయంబు మాన్పి భవరోగాళిన్ నివారించి దీ
ర్ఘాయుష్మంతునిగా నొనర్చి బలసౌఖ్యంబుల్ ప్రసాదించి సు
శ్రీయోవంతుని జేసి బ్రోవగదవే శ్రీసూర్యనారాయణా. 9

శా. భూయస్తేప్రణయామియంచు మదిన్ భూషించుభక్తుల్ సదా
యేయారోగ్యఫలంబుగైగొనుచు దామేరీతిహర్షింతురో
యాయారోగ్యశుభంబుపట్టిదశమాఖ్యస్థానివై యిచ్చెదు
శ్రీయుక్తిన్నన్నుబ్రోవువార్థికరుణా శ్రీసూర్యనారాయణా. 10

శా. తేజోరాశివిద్వాదశాత్ముఁడవిలందివ్యప్రభావుండవున్
రాజీవాప్తుఁడవప్రమేయుఁడవు ధీరాజద్గ్రహాష్టాళికిన్
రాజశ్రీనిధివంతరిక్షమణివౌగా నిన్నుగాలత్రయిన్
జేజేయంచుభజించి మ్రొక్కెదనుమీ శ్రీసూర్యనారాయణా. 11

శా. నీవస్త్రాద్రికిబోవ సర్వజగముల్ నిద్రించునీతోడనే
నీవాప్రాగుదయంబునొంద జగముల్ నిర్నిద్రమౌనీజగం
బావిర్భావముజేయబ్రోవనడఁప హాకర్తవీవేకదా
శ్రీవాణీశ్వరవంద్యమాన చరణా శ్రీసూర్యనారాయణా. 12

శా. స్వామిద్రోహులుకొందరీయిలన్ సామాన్యగానెంతురో
స్వామీనీచరణంబులాననిమనే సాక్షాత్పరబ్రహ్మగా
వేమారున్నుతియింతునెంతునిక నీవేదిక్కునన్నేలుమీ
సీమామూలమెరుంగ వేడెదనుమీ శ్రీసూర్యనారాయణా. 13

శా. నానావస్తుపదార్థములొక్కదల నిన్నానింబ్రదర్శించినం
గానన్వచ్చుటలేకయున్న జగముల్ గాఢాంధకారంబుగా
హానింజెందదెనీవులేనిదినమాహా దుర్దినంబేకదా
సేనానిస్తుతనీరజాభ చరణా శ్రీసూర్యనారాయణా. 14

శా. లోకంబున్మతినిన్నుగొల్చి మదిలోలోగోర్కెలీడేరని
శోకంబందిచెలంగుచుండునట హాచోద్యంబటో సత్కవు
లోకులొల్చిపజేష్టసిద్ధిగనుట ల్లోకేశ్వరాభాస్కరా
శ్రీకాశీపతివంద్యమాన చరణా శ్రీసూర్యనారాయణా. 15

శా. నీపుత్రుల్యమకర్ణమండకపి జోన్నేతల్మహాధర్మవి
ద్యాపారంగతులత్యుదారులు సదాయామాఢభోగుల్ గదా
నీపుత్రుండ్ననుజాలబ్రోవవలదే నీవాడనోతండ్రివి
ఘ్నేపాద్యాదితమిస్రపంక్తి హరణా శ్రీసూర్యనారాయణా. 16

శా. కార్యాకార్యములేర్పరించు నిగమగ్రంథమ్ములన్ శ్రీఘృణి
స్సూర్యాదిత్యయటంచు సారమనుచుస్సూక్తుల్ మొరల్వెట్టగా
ధైర్యంబంది భజింతునయ్యనిను మీదాసానుదాసుండని
శౌర్యత్సత్పదమిచ్చిబ్రోవగదవే శ్రీసూర్యనారాయణా. 17

శా. సాయంకాలమునందు నీవుహరివై సర్వప్రపంచంబులన్
దాయాపాత్రుల జీవముల్మరిగియుండన్ జేసి సూర్యోదయ
ద్వ్యాయామంబునసత్తునీవు భగవద్వాచ్యుండవై క్రమ్మరన్
శ్రీయుక్తింజగదేకరక్షకుడవో శ్రీసూర్యనారాయణా. 18

శా. ధాత్రిమ్మేల్మరుణంబు మీకథయుదార్థంబేకదా బ్రహ్మగా
యత్రిన్ భర్గవిశిష్టశబ్దమున కయ్యాయర్థమీవేకదా
గాత్రారోగ్యముజెంద నెన్నుటలుభక్తశ్రేణినిన్నేకదా
చిత్రంబుల్ భవదీయ దివ్యమహిమల్ శ్రీసూర్యనారాయణా. 19

శా. హర్షంబొప్పభవత్సహస్రకిరణార్హపాత్రుండౌ మేఘుచే
వర్షాకాలమునన్ జలంబుజగతింవర్షింపగాజేసియా
కర్షింపింతువుత్వత్తాకరాళినటులాగామీ ప్రబీజార్ధమో
శీర్షాగ్రస్థశమంతకాభసుగుణా శ్రీసూర్యనారాయణా. 20

శా. ఆవేళన్సుధనొంద దైత్యులనిమీరాశౌరికట్లాడగా
నావైరంబునరాహుకేతువులు మీకడ్డంబుగాదోతురా
హా వర్ణింపనదొక్క పుణ్యదివ సంబౌనంచుయుష్మజ్జనుల్
సేవింపంగరుణించివల్కితిరిగా శ్రీసూర్యనారాయణా. 21

శా. సత్తామాత్రునిగా జగత్ప్రభువుగా సాక్షాత్పరబ్రహ్మగా
చిత్తాహంక్రియమానవర్జితునిగా శ్రీవిష్ణుగా జిష్ణుగా
బ్రత్యగ్బ్రహ్మముగా బరాత్పరునిగా భావింతునో యయ్య నీ
చిత్తంబవ్వేలనాదుభాగ్యముహరీ శ్రీసూర్యనారాయణా. 22

శా. సత్యంజ్ఞానమనంతమన్న శ్రుతిలో జాటించునర్థోక్తియా
దిత్యబ్రహ్మయటంచు బల్కునిగమోదీదంబు వీక్షింపఁగాఁ
నిత్యత్వంబువిభుత్వమాద్యమెల మిన్నీకేతిగెంగానసౌ
చిత్యంబీమతమెంచు నెన్నదనుమీ శ్రీసూర్యనారాయణా. 23

శా. నీవామోదముంజేయఁద్రాంగు విషమేనింగంఠబూషంబెకా
నీవాలింపకత్రావియుండమృతమేనిన్ మృత్యురూపంబెకా
యీవాదంబునకేవిసాక్షులనఁగా నీశుండురాహుధ్వజుల్
శ్రీవిఖ్యాతినెఱుంగధాత్రిగలదో శ్రీసూర్యనారాయణా. 24

శా. నీవేనన్విడనాడఁజూచిన భళీనేనేరివాఁడన్ మహా
దేవేశుండవునన్ను బ్రోవనిక నీదేభారమయ్యా సదా
యూవేతన్నినదూడజీవితమదెట్లౌనయ్య సన్నేలవే
శ్రీవాణీశ్వరసేవ్యమానచరణా శ్రీసూర్యనారాయణా. 25

శా. కాలక్షేపముఁజేయకెంతయు భవత్కారుణ్యవృష్టిన్ననుం
బాలింపందగుపాలసూడనికి నీపాలంటినాచిత్తముం
బాలన్ముంచిన నీటముంచినధరన్ భారంబునీదేసుమీ
శ్రీలాలిత్యగుణానుబాబ్ధికరుణా శ్రీసూర్యనారాయణా. 26

శా. ఏనేకర్మములాచరించినను నేనేపాపముల్చేసిన
న్నానేరంబులదొక్కకారణమె నీనామంబువిన్నంతనే
నానాకర్మములం దొలంగితి నికన్నన్నేలుటేయూర్తికీ
సేనానిస్తుతపాదపద్మచరణా శ్రీసూర్యనారాయణా. 27

శా. నీయావిర్భవమట్లుగాంచి తమముల్నిత్యంబు బెగ్గుంపులై
పాయులట్టియువిచ్చు మొగ్గయితృణప్రాయంబుగా మాయమా
నాయజ్ఞానతమంబదెంతనినువిన్నన్ మాయమైపోవదే
శ్రీయారోగ్యఫలప్రదాననిపుణా శ్రీసూర్యనారాయణా. 28

శా. నానాస్థావరజంగమాత్ముఁడగు నానారాయణుం డెవడో
నానీవేరవిమండలప్రభలలోనన్ జిత్కళారూపమై
యానందింతువులోకమేలమణితాటంక ప్రభాపుంజముల్
సేనాయుద్ధములోన వెల్గుగతిగా శ్రీసూర్యనారాయణా. 29

శా. శ్రీమద్విష్ణుకళాకలాపునినిన్ సేవించిసాక్షాత్పరం
ధాముంగాదిలకింపలేక జగమంతన్ విష్ణుమాయాపతి
భ్రామిత్వంబున సూర్యుఁడందురుతుదిన్ బ్రహ్మంబునీవేకదా
క్షేమారోగ్యఫలప్రదాననిపుణా శ్రీసూర్యనారాయణా. 30

శా. బ్రహ్మేంద్రాదుల కందరానిపదవుల్భక్తాళికిన్ గోరినన్
బ్రహ్మాండంబనిదుద్దువెట్టక తృణప్రాయంబుగానిచ్చున
ద్బ్రహ్మణ్యుండవునన్ను బ్రోవగదవే పద్మాప్తపాపేభరా
ట్సింహాకారయపారవార్ధికరుణా శ్రీసూర్యనారాయణా. 31

శా. బ్రహ్మజ్ఞానులమంచు గొందరువృథాప్రజ్ఞల్ ప్రసంగితుకా
బ్రహ్మంబెట్టిదొ తామెఱుంగరు పరబ్రహ్మన్నినుంగానకా
బ్రహ్మంగాంచుచునిమ్మనాకొసగవే పద్మాప్తపాపేభరా
ట్సింహాకారయపారవార్ధికరుణా శ్రీసూర్యనారాయణా. 32

శా. ఛాయాపూరుషలక్షణంబనుచు మీస్వచ్ఛాయచేయోగులుం
గాయచ్ఛాయనెఱుంగలక్ష్యమిడి జోకందన్నిధానజ్ఞులై
యాయుర్దాయమునాత్మనారసియు నిత్యానందులై యుంద్రహా
శ్రేయోదాతవుభక్తసంఘములకున్ శ్రీసూర్యనారాయణా 33.

శా. ఆరోగ్యప్రదదాన కంకణమునీహస్తాగ్రిమందూనినీ
వేరోగంబులనైన బాపగలదిచ్ఛాప్రకారంబులన్
దేరినీసరియాత్మబంధువులు మాకీరేమలోకంబులన్
శ్రీరామాన్వయభూషణాసకరుణా శ్రీసూర్యనారాయణా. 34

శా. ఏడాగోడము జేసిపొమ్మనకు మిమ్మేడాదిగానమ్మిమీ
జాడన్ జూడగ గోరివేడుచు నమస్కారప్రియో భానుయం
చాడంనేడును వేయుచుండములు ముఖ్యంబొప్పగా పెట్టెదన్
జీడాపీడలబోవజిమ్మగదవే శ్రీసూర్యనారాయణా. 35

శా. కాషాయంబరధారివై కదలివేడ్కం పద్మినీకాంతకు
ప్రోషాసక్తిని జెందుటెట్లు మతినిర్ఘోషుండవై యుండియా
దోషాచారినిగూడుటెట్లు జగమందున్నీకథల్ చిత్రమో
శేషాద్రీశ్వరవంద్యమానచరణా శ్రీసూర్యనారాయణా. 36

శా. కాయల్గాచెను మ్రొక్కిమ్రొక్కి కరముల్ కంఠంబు రాసెన్ నెరా
యాయాసంబున నీకృతుల్పలికియుం కానీకటాక్షంబురా
దాయన్ బ్రోచుటకస్తినాస్తి ఇదమర్థంబంచు నేవన్న కా
శీయాత్రేయునిచరించివత్తునెలవా శ్రీసూర్యనారాయణా. 37

శా. నీపాదంబులకేను మ్రొక్కుటలు కొన్నేనిన్ విలోకింపవా
పాపాత్ముండనినను బ్రోవరాపనుచు నాపట్లన్ గటాక్షింపవా
యాపన్నుండనటంచు వేడుటలు నీవాలింపవో భక్తులం
జేపట్టంగ నెరుంగవో సకరుణా శ్రీసూర్యనారాయణా. 38

శా. ఏపాపంబులువచ్చినందుకొనెనో యేకర్మముల్దాకెనో
యేప్రారబ్ధమువచ్చి యడ్డపడెనో యేభూతములోనైకెనో
యేవంపుల్బ్రేయిబ్రాకెనో యిటులనింకేమేమిసంధించెనో
యీపాపాత్మపురోగరూపముగ నీవీపీడలంబాపవే
శ్రీపద్మాత్మప్రసుధాబ్ధిపూర్ణకరుణా శ్రీసూర్యనారాయణా. 39

శా. ఏకాలంబునలేని రోగములు నన్నేపట్టి బాధింపగా
నేకార్యాటను జేయుచున్న విక నన్నే కాకినిం బ్రోవవే
నాకావ్యాధులు ముద్దుగా దకట నేనానిష్ఠ హైవానమ్మితిన్
శ్రీకాశీపతివంద్యమానచరణా శ్రీసూర్యనారాయణా. 40

శా. రోగంబుల్వెడలించు టెంతపని యారోగ్యప్రదాయండవై
కేరికంటన్ మొఱబెట్టు జేసికొనుకన్ ద్రిష్టించి చూడంగ భూ
త్యాగంబై పఱగెత్తవే సకలభూతవ్రాతముల్ రోగముల్
శ్రీగంభీరగుణాసుధాబ్ధికరుణా శ్రీసూర్యనారాయణా. 41

శా. ఆవైవస్వతమన్వహంబునను దానాదిత్యకల్పోక్తిగా
సావిత్రిగురుపూజలన్ పిన భోజ్యంబొప్పన బ్రాహ్మలల్
గావింపం గ్రతుకోటిపుణ్యఫలముల్ గాంచన్ ససూత్రంబెకా
శ్రీవాణీశ్వరసేవ్యమానచరణా శ్రీసూర్యనారాయణా. 42

శా. యోషాజారమిన ప్రియంబటుల నయ్యోప్యాయింతగా వేడిన్
పాషాణంబుకరంగు నీమనసు యే పాషాణపు జాతియో
యీపత్తయినకరుంగదేకఠిన సాకిత్వంబునీకేలరా
శేషాద్రీశ్వరవంద్యమానచరణా శ్రీసూర్యనారాయణా. 43

శా. చేతోజాతసహస్రరూపవినుతా చేతప్పు వాతప్పులా
జేతోమోదము జేయుటొప్పనిదె చిత్తాబ్జమర్పించెదన్
సీతాంశోరమృతార్పణంబనుగతిన్ జేకొంచు నన్బ్రోవనా
చేతఃపద్మముల న్వసింపగదవే శ్రీసూర్యనారాయణా. 44

శా. శ్రీలావణ్యసువర్ణగాత్రి కవిరాట్చింతామణీభక్తహృ
ల్లీలానందవినోదతీవ్రకరనాళాకాంగనాలోలపాం
చాలాకామకళారహస్యనిపుణాశబ్దార్థసంభాషణా
శ్రీలాలిత్యగుణాసుదాబ్ధికరుణా శ్రీసూర్యనారాయణా. 45

న ర శ త క ము.

—————:o:—————

క. నీవెప్పుడేయెడ తెగనిసు
ఖావహమును గోరుచుండియలయక గలపా
ప్లైవెననెప్పుడుబడియెదో
యాపరసుఖమామాత్మయని తెలియునరా. 1

క. మొదలునడుము తుదయుగలుగ
బొదలున్ భూతములు తరుచుభూతవితతిగా
నొదవుట, బొదలుట జడియుట
మొదలగునవి గలుగుశక్తి మొదలాత్మనరా. 2

క. వినుభూతదృష్టిభావం
బనదగునలభావతతిగవ్యక్తంబగునా
ఘనశక్తిమూలంబుగా
దనరెడుతత్త్వంబెయాత్మతరచికననరా. 3

క. ఆత్మంబోలెడు దానిని
నాత్మంగనుగొనమొకండు నదియుద్వివిధభే
దాత్మరహితమై వెలిగెడు
నాత్మేతరమైనదెద్దియగు పసుదునరా 4

క. నీవలయాత్మాంశంబవు
లేవువికారములునీకు లేకున్నబ్రవృ
త్త్యావహమున గలిగియవియె
నీవనుభ్రమబెట్టిత్రిప్పునిజవెదునరా. 5

క. అసలంబున దీపమువలె
దనరుంబరమాత్మశక్తిదగనీశ్వరుడున్

గనవత్వ్వములనలాత్మలు
తనువులుదీపములు వికృతితతియగుననరా. 6

క. పూసలలో దారమువలె
దాసర్వములోన నాత్మదనరునిఖిలమున్
భాసిల్లజేసికనునా
భాసితఘనచిత్ప్రకాశబలమలరననా. 7

క. మోహించువాడు మరియును
మోహించబడినయదియును మోహముమదిలో
నూహింపబ్రికృతివికృతులె
గాహిత్కృతిగనిన మోహకందమెదినరా. 8

క. వినుజగమొకరంగంబౌ
గననగురసవితతి ధీనగముద్రిగుణములన్
జనియించినవాని వికా
రనిధులదగువాని కాపుఃపుజలధినరా. 9

క. శ్రీవర, వాణీవర, గౌ
రీవరులనదత్తను చితరీతుల, జిచ్ఛ
క్తేవఁలుగనె విలాసం
వీవిధినడుపంగవారు వేరెగననరా. 10

క. నీతనువెనీకునెరవన
భూతలమున నింకనెద్దిపొసగునతమనన్
జైతన్యమూలమీవల
భూతములకునీకవేలబోలవినునరా. 11

క. స్త్రీలంచుబురుషులంచున్
మేలింతయులేనిభేద మెంచుచుమనుజుల్.

గాలమువశల్లె చెడుదురు
బోలగననివెల్ల ప్రకృతిబొమ్మలహాసరా. 12

క. నీవనితసుతులు సఖులును
నీవరబంధువులు మరియునితరులుజూడన్
నీవలెనాత్మాంశములే
వావిరిబహువేషములను వర్ధిల్లెదురరా. 13

క. మే,లెయ్యదియోనీకుం
జాలగగీడెయ్యొ తెలియజాలవుగానన్
మేలెయ్యదియుంగోరక
యోలిబనులు జరుగగనుటయొప్పుగనుసరా. 14

క. వింతారాహిత్యమునీ
కెంతయునొనగూడ జూడుమిహలోకమునన్
జింతింపనదెపరమసుఖ
మంతింతనరాని ముదమునదిగూర్చునరా. 15

క. అరిషడ్వర్గము గెలువగ
వరశక్తినొసంగజూడు వరుసగవానిన్
దిరముగగెలువగనేర్చిన
దిరమగునానందమొదద్రుంగనవేనరా. 16

క. నీసతియెవ్వతెయారయ
నీసుతుడెవ్వండు దలపనిదియరిదిగదా
ఈసంసారమునీవె
చోచ్చసంభవమైతివిభ్రమజూడబళిసరా 17

క. ధనమెంతదనుకసంపా
దనసేయుచునుందువీవు దగబరివారం

బునునంతదనుకజనునా
వెనుకన్నికుశలమెవను వేడనుగనరా. 18

క. ఒడలునబ్రాణముగలిగిన
వడినెల్లరుగుశలమనుగ వత్తురదిదనన్
నగుభీతిఁజేరజనదా
యొడలినే నిజభామయేమియొడ్లననరా. 19

క. కలవాడులేఁడటన్నను
గలుగునెకలదనుచు నొసగగ గుమదివాఁగమన్
గలిమియులేమియు విధివశ
ములుగామింపంగ సమయములనెదగునరా. 20

క. చనవలెవివిక్తదేశము
గనవలెనటగలిగియున్న ఘనవనముఖముల్
గొనవలెనెపుడేకాంతికీ
జనముఖ్యానందరసము సరవినటనరా. 21

క. మనసునకలవాటగుగతి
జనుటస్వభావంబుగాన జనగనుగతినే
మనసునలవాటుబరుపుము
జనదొందుగతినటుబోవుసరణిజనసరా. 22

క. సుందరిగోచరమైనను
దొందరపడికోరిదాచి దోసములనెమున్
గ్రిందుగనెన్నుము, పైనిం
కందానింగూడదోచ, గనువిధినిరా. 23

క. లోకములనీవునీలో
లోకంబులుగలిగియుండ నీకుదగునివా

సైకమననుంట గొకయెడ
లోకవిడంబనముగాదె లోతుగనసరా. 24

క. నాటకమాడెడుతరినా
నాటకవీధులోలినడిపినాటకమైనఁ
సాటిప్రజలుతో నటిలిక
వాటంబుగ డరుగువిధము బాటింపునరా. 25

క. ధరగలయుద్యోగంబులు
సరవింగననాటకముల సరణిఁగాలోకో
త్తరనాటకములు దెలియక
దిరిగెదరవి నిజములుగను దెలివేదినరా. 26

క. కనరాదటబలువిధముల
జనపదముల మూర్ఖతుచ్ఛజనముల మనముల్
వసరంగజేయుభేదము
లనయమునల విత్తసంబులట లేమినరా. 27

క. నేమున్నవాడు రేపిం
లేమగదాయిట్టిగతికి లేనిగరువముల్
వాడమెయిగసుచు జూపుచు
బోడమిచెడనేలమీద పొడగనకసరా. 28

క. ఎట్టిమగర్వించగరా
దెట్టియవస్థలనుబొంది యెసగుచునున్నన్
వట్టివిగభావములగను
దిట్టతనములేక యవియెదిరములనినరా. 29

క. జనమును, సంతతి, పరువము
ధనమును, భోగములు, సతి, రథంబులు, గుణముల్

కనకంబు, వెండి, యందం
బును, నధికారంబు, గరులు, భూములు, దోటల్. 30

క. లేదిలనకారణంబై
యేదియుభావార్థములను, నెసగువిషయముల్
పాదుకభావార్థములుగ
రాదెవిషయములను గార్యరాసియననరా. 31

క. కారణములేనికార్యం
బారయనొకటుండునటవె యలజన్మమునన్
గారణముండగవలెగల
కారణమలపూర్వజన్మ కర్మగ నెసరా. 32

క. కనవేరుగ వేరవిగా
వునీవుగావునగసంగ బొదలెదవాసం
దవిజబలమువై యటుగా
వునవానందమునె యెపుడు బొడగ నెదునరా. 33

క. నీమూలమదియెదాసిని
నేమియుగనలేకదాచి నెంతయుభావ
స్తోమమున, బొందగోరెద
వేమెయినదిగూడుదిరముతే యనియునరా. 34

క. తిరమీవు; నీదుగతులవి;
వరమేగతిలేకనీవు వరలుటయాత్మన్
వెరవద్దానికిదానిని
నరయుచెపుడు; దానినోమటంచుగనునరా. 35

కలువాయి శతకము.

———:o:———

సీ. శ్రీయుతమూర్తి యాశ్రితకల్పభూజంబు
కరుణాపయోనిధి కలుషహరుఁడు
సచ్చిదానందుండు సర్వజ్ఞుఁడవ్యయుం
డపరిమేయుండు మహామహుండు
ప్రియకింకరునిఁడబ్బిరు నర్సునునేలు
గజరాజవరదుండు ఘనవిభుండు
నాజీవితేశుఁడైన జనార్ధనుఁడునేఁడు
వనవిహారముచేసి వత్తుననుచు
గీ. జనెనురాఁడాయెనేమొ నాసదనమునకు
క్షణము శ్రీహరి నెడబాయజాలనమ్మ
చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగ రాఁగదేతోయజాక్షి.

సీ. వింటివేయిటువంటి విపరీతవార్తలు
నావిభునేలాగునమ్మవచ్చు
నలదానియిరుదోడల్ తలగడదిండ్లాయె
భామగుబ్బలు పూలపానుపాయె
సుదతివాతెఱ తియ్యజుంపితేనియలాయె
వెలదచేతివిడెంబు విందులాయె
వనితపయ్యెదవల్లెవాటు దుప్పటియాయె
పణతిమాటలెయాటపాటలాయె
గీ. ననుచుసతిజూచిచెప్పవే యమ్మజెల్ల
యిట్లుజేయుటకలనైననెరుగనైతి

చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 2

సీ. రమ్మనేమనవిచేకొమ్మనే కరుణరా
నిమ్మనేనమ్మిన కొమ్మననవె
యింపుగానను గౌగలింపుచుప్రౌఢిర
చింపుచురతులక్రీడింపుమనవె
బాలనేవిభుపాయఁజాలనేయీ
చలంబేలనేనీకై నగోలననవె
వెచ్చగామైగాకలెచ్చగావిరుతూపు
లిచ్చగామరుడెద గ్రుచ్చనగునె

గీ. నీరునన్నంబు నిద్రయునిగ్రహించి
వేగుచున్నదిమనవిగా విన్నవించి
చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 3

సీ. నావిభుడేలాగుపోవుటనెరిగితే
నెఱరుగాబలిమాలి నిలుపుకుందు
నిలువకకోపించి డిగ్గిపోదలచితే
గదిమిపయ్యెదనంట గట్టుకొందు
కట్టులువదలించి కదలిపోదలచితే
జంటాడివదలక వెంటనుందు
వెంటరామగపించి వెళ్ళగాదలచితే
విడజాలనని మ్రొక్కి వేడికొందు

గీ. ఇట్టునేయుటకలనైన నెరిగియున్న
రమణునిలువెళ్ళనిత్తునా నిమిషమైన

చెలువనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదే తోయజాక్షి. 4

సీ. ఏలనేనాడు వాడేలనేయేచేది
మానెనో నాప్రేమమందయాన
వీడకేపారిచనవీడకే యీరేయి
నొంటినెట్లోర్తు నయ్యోమృగాక్షి
వేరుగాజూడున వ్వేరుగాయనడాయె
కపటమైత్రిగదమ్మ కంబుకంఠి
మందుచేవలచె నేమందుచేజేతనే
మోముచూపులబాసె మోహనాంగి

గీ. వగలటక్కులు జిగిబిగివలపునగవు
టెక్కులొలయించుదానిచే జిక్కినాడు
చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 5

సీ. అతివరోసిట్టూర్పులధికమై పొరలుచు
భామనేడెముకోపవ్వళించె
కసిదీరమోవినొక్కకు మ్రొక్కెదనటంచు
కాంతనిద్దురలోన కలువరించు
పతివచ్చెననివేగ పరవశయ్యైలేచి
గ్రక్కునబయలంట గౌగిలించు
హాయనిమేల్కనియంత నాదెసజూచి
తలవంచులజ్జించి తల్లడించు

గీ. అంగజజ్వరవేదన నతిశయించె
తడవుసేయగగూడ దిత్తరినిమనము

చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 6

సీ. అతనిపెన్నురమునసంటి గ్రుమ్మగగాని
గుబ్బలపొగరెట్లు గుదురునమ్మ
వాతెరమోనపంటచడిగ నొక్కకగాని
యధికదాహంబెట్టులడగునమ్మ
సురతబంధంబుల నుక్కిచిక్కకగాని
గబ్బిమదంబెట్లు గరగునమ్మ
కవగూడిపెనగొని కౌగలించకగాని
తమిపెగ్గలంబెట్లుతగ్గునమ్మ

గీ. కాయమింకను నిల్వదేకంబుకంటి
నేనతనియాస ప్రాణముల్ నిలిపినాను
చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 7

సీ. ఎన్నగాప్రాణేశు నెదుటవర్తింపని
సొమ్ములజగ్గులున సొగసులేల
కమ్మప్రేమవిభునెదగమకించి గ్రుమ్మని
గబ్బిచన్గవయేల కాయమేల
పతితోడచౌశీతిబంధముల్ పెనగని
తనువేల యీచక్కదనములేల
వయసుప్రాయంబున వసుమదగ్గిరలేని
బ్రతుకేలహెచ్చుసౌభాగ్యమేల

గీ. ఇట్టిబలుజవ్వనపు కోర్కెలెట్లుదీరు
కంటనిద్దురకలనైన గాననైతి

చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 8

సీ. చెలువసాష్టాంగంబుచేసి వేడనటంచు
పలుమారునెనరురా బలుకరమ్మ
తమకమగ్గలమాయె తాళజాలనటంచు
వినయోక్తులను విన్నవించరమ్మ
బిగికబ్బిగుబ్బలపొగరు కోర్వనటంచు
తిన్నగామదినాట తెల్పరమ్మ
మాటికినిఋ నెంచి మగువనిపలుకులు
చెలగిహెచ్చునటంచు జెప్పరమ్మ

గీ. మరునికేళికిరాకున్న మానెగాని
మోముజూపించిపొమ్మనే ముద్దుగుమ్మ
చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 9

సీ. పదియేండ్లకేగబ్బి ప్రాయంబువచ్చునా
వచ్చితేమరులింత హెచ్చుటేమి
హెచ్చితేవానిపై యీవింతమరులేమి
మరులాతనికిలేమి మర్మమేమి
మర్మముదెలియక మగువనంపినదేమి
యంపితేరాను పొమ్మన్నదేమి
పొమ్మనెబోమరు పోరాటమదియేమి
పొరగామమతల బొరలుటేమి

గీ. యేమొయీమాయవలపు పోదెముమమత
దైవమీలాగునన్నే చదలచినాడొ

చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేలోయజాక్షి. 10

సీ. కోమలినెరికురుల్ కొప్పునకందెనా
వింజామరుల సేవనేడ్కజేతు
మగువవాఙ్మాధురీ మాటాడనేర్చెనా
గూడబుచ్చును పంచదారరాశి
చెలియపాలిండ్లు పూచెండ్లంతలాయెనా
యమరింతుపైడి కుంభములుగుడిని
యేణాక్షివేగ మీఁడేరినన్నొందెనా
చేయింతువిరునాళ్ళ చెలువముగను

గీ. ననుచునాకైనవేల్పుల కందరికిని
మ్రొక్కినన్నేలినాడెయోమోహనాంగి
చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేలోయజాక్షి. 11

సీ. కురులుపెండంబులై కొప్పుపెట్టినవార్త
సఖియజెప్పినవన్న సరములిచ్చె
నటచనుల్ నిమ్మపండ్లంత లాయెనటంచు
బల్కినవోటికి పతకమిచ్చె
అందమైనూగుటార మరియుండినవార్త
మగువచెప్పిన కంఠమాలనిచ్చె
అతిశుభంబుగ ఋతుమతినైనవార్తనా
డెరుగింపవేవరాలిచ్చెనీకు

గీ. ఇట్టునామీదప్రేమచే నీవులిచ్చి
మచ్చికలుచేసియపుడె యామమతమఱచె

చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 12

సీ. విరులుకొప్పునజుట్టి వేడుకగాజూచు
సొమ్ములుమైబూన్చి చోద్యమందు
తిలకముచక్కగాదిద్ది ముద్దిడికొను
కంచునతొడిగించి కౌగిలించు
వలువజగ్గుగకట్టి ఎగగనివెరగందు
పైటసొంపుగదీర్చి భ్రమసిపొగడ
గడెగడెకొకవింతగాను శృంగారించి
తలయూచియజుని స్తోత్రించుచేయు
గీ. నింతియతిమోహియైన ప్రాణేశుడిట్లు
నన్ను బాయుటకల నొకనాడుమెరుగ
చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 13

సీ. అతివనేనీ మధురాధరంబునుగ్రోల
యాసుధామధురము లరుచియయ్యె
నీమోముకళలహర్నిశము జూచన
నిందునుగనుగొన నిచ్చదోలగె
భామనీకుచములపై బవ్వళింపగా
శేషతల్పముమీద చిత్తమెడసె
రామనీయావన రాజ్యంబులేలగా
సకలాధిపత్యము సహ్యమయ్యె
గీ. ఇంకనుబాయ జాలనేనెన్నటికిని
యనినమాటలమరచి నాడెల్లనాడె

చెలువనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి 14

సీ. విరులేలముత్యాల సరులేలప్రాణేశు
డూరకననుబాసి యున్నయపుడు
వగలేలమెయినిండు నగలేలవిభుడిట్లు
రానుపొమ్మనుచు మారాడినపుడు
గృహమేలమాయనుగ్రమేల నానాథు
డలుకనెమ్మదిలోన నిలిపినపుడు
జగ్గేలమేనికినిగ్గేల సరసుండు
మించగామది మచ్చరించునపుడు

గీ. మగడుచూడని సొగసేల మగువలకును
పురుషుడెడబాయకేలుటే భూషణంబు
చెలియనీవేగికలువాయి చిన్నికృష్ణు
తోడుకొనివేగరాగదేతోయజాక్షి. 15

రామశతకము.

—:o:—

క. శ్రీరామానీనామము
మారాడకమనుజుడెపుడె మానసమందుఁ
నారూఢిగదలచినపుడె
ధారాధరవారినేలెదవుగదరామా. 1

క. ప్రియతనయుడ నేనంటిన్
భయభక్తితోగురుపదములు బాయకయుంటిన్
దయనీదేయనుకొంటిన్
నయముగ నన్నేలుమంటినాయనరామా. 2

క. అంటినిరామాయనినే
వింటినినీమహిమకొంత వీనులతోనే
యంటినిగతి నీవేయని
బంటనునేనీకు యంటిబాయకురామా. 3

క. పంకజలోచననీపద
పంకజములునాదు మదినిపట్టుగబడితిన్
యింకనుదైవమునీవేగ
శంకలుదీర్చికనుగావు శ్రీరఘురామా. 4

క. సరసుడవని నీనామము
మురిపెముతో భజనసేతుమునిసురవినుతా
కరిపరిపాలనజేసిన
బిరుదునిజంబై తెనేలు ప్రియముతోరామా. 5

క. రామానీవేతండ్రివి
కామితమొసగేటి సీతకాంతయుతల్లిన్
దామోధరమీదాసులు
ప్రేమతోసోదరులు యిలలోపెంపుగరామా. 6

క. కరివరదుడనినునమ్మితి
సరిమరినీసాటి యెవరుసరియెంచగనీ
దరిజేర్చికకరుణించవె
ధరలోనినుమరువనింక దాసుడరామా. 7

క. పలుమరు రామునిదలచిన
యిలలోపలవారిజన్మ మదియగుచూడన్
యిలలో రామునిదలచని
బలవంతులజన్మమెంచపాడటరామా. 8

క. ఎంతనినినువేడుకొనా
చింతలుదీర్చికనుగావు శ్రీహరినాపై
పంతముసేయకుదొరసీ
చింతయునేమరుననింక చిన్మయరామా. 9

క. సన్నిధివాఁడనుసుమిమ్మా
కన్నులతోఁజూడవేమికమలజవినుతా
సన్నుతినినునేజేసెద
యెన్నఁడునినుమరువనింక యదుకులరామ. 10

క. ఒకపరిరామయన్నను
వికలంబైపాపమెల్ల వేగమెచనురెం
డొకపరియను హరియన్నను
అకలంకంబైన పదవినందును రామా. 11

క. పతితముచాపే నామము
హితమతితోఁభజనచేసి యిహపరసౌఖ్యం
గతిఁజెందెమునికుచేలుఁడు
నతభక్తజనులపాల నమ్మితిరామా. 12

క. పన్నగశయనా నాయొక
విన్నపమాలించవేమి విమలచరిత్రా
యెన్నఁడు నీదయనాకును
మన్ననతోఁగలుగునయ్య మాధవరామా. 13

క. కరిపతిగాచినవారికి
ధరపడిమ్రొక్కంగవారెధన్యులుచూడన్
సిరిసంపద వారింటను
అరయంగానిలచియుండు ననయము రామా. 14

క. సత్తునుచిత్తానందము
మొత్తము యార్యులకు దెలుసు మోహమునొందె
మత్తులు దెలియగనేరరు
సత్తుచిదానందమంత్రము సరసులు రామా. 15

క. నీవేదిక్కని నమ్మితి
రావేనను గన్నతండ్రి రావా యిపుడున్
దేవా కావుము నన్నును
భావాతీతుండ పతితపావన రామా. 16

క. వేడితినిను నామదిలో
బాడితినీనామమిపుడు భద్రముతోడన్
కూడితినీదాసులనే
వీడితిదుస్సంగమిపుడు విమలభి రామా. 17

క. సీతారాముల భజనము
నీతిగ భజియించినట్టి నీచుండ ద్విజుడౌ
మాతాపతిని భజించని
నీస్థలమందుద్విజుండె నీచుడు రామా. 18

క. జలచరరూపము దాల్చియు
అలయక సోమకునిదునిమి అంబుధియందున్
సలువకు వేదము లొసగిన
బలమును వర్ణింపవశమె బ్రహ్మకు రామా. 19

క. ధారుణికూర్మంబయ్యును
భారముగైకొనియు మందరపర్వతమెత్తన్
క్షీరములోపల నమృత
సారంబును నాకులకొసఁగిన సీతారామా. 20

క. సురలును నసురలునంబుధి
మరిమథియించఁగనపుడు మంధరగిరి గ్రుంగన్
గిరిక్రింద నిలచి యెత్తిన
ధరకూర్మావతార మెంచదరమా రామా. 21

క. వరహావతారము దాల్చియు
భర్మాక్షుని నురము గోడచి బాగుగ నపుడున్
ధరణిని గాచిన నీయొక
వరహావతారమును బొగడవశమా రామా. 22

క. ఎక్కడ హరి యుండు రయని
కక్కసమాడంగ చాల కలయక బిలువన్
గ్రక్కున కంభంబెడలియు
రక్కసునురముఁ దునిమినంవారి రామా. 23

క. బలమును తేజముగలిగిన
బలినడిగియు మూడడుగులు బాలుడవై నీ
యిలనాకాశము గొలచియు
బలినణచియు యింద్రునేలె బలుడవు రామా. 24

క. పరశువును చేత బూనియు
నరపతులను దునిమినట్టి నరహరిబలమున్
వరుసగ వర్ణనసేయగ
తరమే తిరభార్గవావతారుఁడ రామా. 25

క. శ్రీరామమూర్తివై భువి
నా రావణకుంభకర్ణ యసురులబలముల్
ధీరావధియించియు మరి
ధారాధరనభయమొసగె దశరథరామా. 26

క. కలికావతారమెత్తియు
బలమైనతురంగమెక్కి భక్తులుదప్పన్
బలుఖడ్గముకేలమరచి
కలిహెచ్చినమానవులను ఖండనరామా. 27

క. రామానీయక్షరమును
రామాపామరములెల్ల పరిహారమగుచున్
రామానీనామమహిమ
రామాపొగడంగవశమె రాఘవరామా. 28

క. ఈధరలోపలభక్తిగ
మాధవకరిరాజునిన్ను మదివేడంగా
బాధలుతొలగగజేసిన
పాదములిటుజూపిబ్రోవు పావనరామా. 29

క. మంగళము రామమూర్తికి
మంగళము మహానుభావమహిమోన్నతికిన్
మంగళము లక్ష్మిపతికిని
మంగళమే ప్రొద్దుగురుఫుమహిలోరామా. 30

వేణుగోపాలశతకము.

:o:

సీ. కౌస్తుభవక్షశ్రీకర పాదరాజీవ
దీనశరణ్యా మహానుభావ
కరిరాజవరదభాస్కరకోటి సంకాశ
పవనభుగ్వరశాయి పరమపురుష

వేదవేద్యానంత విభవచతుర్దశ
భువనశోభనకీర్తిపుణ్యమూర్తి
వైకుంఠపట్టణవాసి యోగానంద
విహగరాడ్వాహన విశ్వరూప
గీ. నీలనిభగాత్ర శ్రీరమణీకళత్ర
సద్గుణస్తోమ యదుకులసార్వభౌమ
మదరిపువిశాలమునిజన హృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 1
సీ. శ్రీరుక్మిణీముఖసారస మార్తాండ
సత్యభామామనశ్శశిచకోర
జాంబవతీకుచశైలకంఠసుమిత్ర
విందాసుధాధర బింబకీర
భద్రవయోవన భద్రేభరాజకళిం
దాత్మజాచిదానందనిలయ
లక్షణశృంగార వీక్షణకాసార
హంససుధేష్ణాగుణాపహార
గీ. సుందరకపోలవిబుధ సంస్తుతకృపాల
వాలధృతశైలకాంచన వర్ణచేల
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 2
సీ. భానుకోటిప్రభా భాసురంబగు వెల్గు
పరులుజూచినగాన బడనివెల్గు
గురుకృపచేగాక కూళలెఱుగనివెల్గు
నమృతంపు దృష్టిచేనమరు వెల్గు

విద్యుల్లతావరి పరివేష్టితంబగు వెల్గు
ఘననీలకాంతుల గ్రక్కు వెల్గు
దశవిధప్రణవనాదములు గల్గిన వెల్గు
మానులెన్నగ రమ్యమైన వెల్గు

గీ. ఆదిమధ్యాంత రహితమైనట్టి వెల్గు
యిట్టి వెల్గును సేవింపనట్టి పెద్ద
వారికేలలభించు కైవల్యపదము
మదరిపువిఫాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 3

సీ. వేదంబులును నీవె వేదాంగములు నీవె
జలధులు నీవె భూజములు నీవె
క్రతువులు నీవె సద్వ్రతములు నీవె కో
విదుడటంచన నీవె నదులు నీవె
కనకాద్రి నీవె యాకాశంబు నీవె ప
ద్మాప్తసోములు నీవె యగ్ని నీవె
యణురూపములు నీవె యవనీతలము నీవె
బ్రహ్మము నీవె గోపతియు నీవె

గీ. యిట్టి నిను సన్నుతింపగా నెంతవాడ
కించనుడ నన్ను బ్రోవు నీకింకరునిగ
మదరిపువిఫాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 4

సీ. వేదాంతయుక్తులు విని రెంము నేర్పక
వాగునాతడు రాజయోగిగాడు
కల్లులొట్టిముతాగి కైపెక్కి తెలియక
వదరినంతనె శాస్త్రవాదిగాడు

పట్టపురాజుచే పట్టియుంచంగాని
గుడిసెవాటికిబారి గుణమురాదు
ముండపై వలపునరెండెఱుంగక మోవి
నానగానేజొల్లుతేనెగాదు
గీ. కోతిపైనున్న సింగపుగొదమగాదు
యెంతచదివినగుణహీను డెచ్చుగాడు
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 5
సీ. దండకమండలు ధారులై కాషాయ
ములుధరించిన దానముక్తిలేదు
భూతిగంపెడుబూసి పులిచర్మమునుబూని
ముక్కుమూసిన దానముక్తిలేదు
తిరుమణిపట్టెడు తీసిపూసియుతనభుజ
ములుగాల్చినముక్తిలేదు
వాయువుబంధించి ప్రాణంబునలయక
మూతవేసినదాన ముక్తిలేదు
గీ. గురుపదాంబుజములభక్తి కుదిరితమ్మ
దామెఱుంగకముక్తి లేదవనియందు
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 6
సీ. విధవచెవులకు నేలషిరిలివజ్రపుకమ్మ
లురుకుతొత్తుకు పిటుకుండనేల
గుడ్డిముండకుమంచిగొప్పయందంబేల
సరలిగుడిశకు బలుచాందినేల

ఊరపందులకు బన్నీరుగంధంబేల
బధిరునకలవీణ పాటలేల
కుక్కపోతుకుజరీకుచ్చులజీనేల
పూటకూళ్ళమ్మకు బుణ్యమేల
గీ. తనకుగతిలేక నొకడిచ్చుతతినివారి
మతులుచెరపెడిరండకు గ్రతువులేల
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 7

సీ. అలకాధిపతినేస్తమై సప్పటికిని బా
లేందుమౌళికి భిక్షమెత్తవలసె
కమలాసనునికెంత కరుణగానడచిన
గలహంసలకుతూముకాడలేను
క్షీరాబ్ధిలంకలో జేరినప్పటికైన
కొంగతిండికి నత్తగుల్లలేను
అమరసాహేబు సుబాయెంతనేలిన
బేగంబులకు కట్టుపోగులేను
గీ. ఒకరికుండెనటంచు మేలోర్వలేక
నేడ్వగారాదు తనప్రాప్తినెన్నవలయు
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 8

సీ. ఆలినియుంచుకోజాలక తెగవర్ల
బ్రతిమాలుకొనువాని బ్రతుకురోత
నర్తనాంగనలవెన్నునచేరి తాళము
లాపించువాని జీవనమురోత

వ్యభిచరించెడి వారవనితగర్భంబున
పురుషత్వమువహించి పుట్టరోత
బంధుకోటికి సరిపడుదుర్వృత్తిని
బడియున్న మనుజుని నడతరోత
గీ. యరసికుండైన నరపతిననుసరించి
కృతులొసర్చెడికవినెత్తి గీతరోత
మదరిపువిఘాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంతానశీల. 3

సీ. ఏనంబులకు మంగలెంకడేనగునేటు
ప్రశ్న చెప్పను మాలపాపిగాను
కయితమల్లెప్ప భోగముచినెంక దెసరి
సంగీతయిద్దను చాకలెల్లి
శాస్త్రపురాణులు పాయిలసంతమ్మ
చిందులుదొక్క దాసరిపెదక్క
యీరాణెగొట్టుసుకోయ వీరేశమేనరిపతి
రతాలకుమాలు మనుములిచ్చి
గీ. యనుచుమూర్ఖాళి యీరీతిననుదినంబు
భూతలమునందు వచియింతురునీతిలేక
మదరిపువిఘాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంతానశీల. 10

సీ. కన్నెనిచ్చినవాని కబ్బమిచ్చినవాని
సొంపుగానింపుగా జూడవలయు
నన్నమిచ్చినవాని నాదరించినవాని
దాతగాదండ్రిగా దలపవలయు

విద్యనేర్పినవాని వెఱపుదీర్చినవాని
గురునిగాహరునిగా నెఱుగవలయు
కొల్వుగాచినవాని కూర్మిజేసినవాని
సుతునిగాహితునిగా జూడవలయు
గీ. నిట్టివారలపై ప్రేమబెట్టుకొనిన
కసరుబెట్టినమనుజుడు గనుకీర్తి
మదరిపువిఘాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 11

సీ. కండచక్కెరపానకము బోసిపెంచిన ముష్టి
చెట్టుకుతీపు బుట్టబోదు
పాలమున్నీటిలోపల ముంచికడిగిన
కాకిరెక్కకుదెల్పు గలుగబోదు
పన్నీరుగంధంబు పట్టించివిసరిన
దేలుకొండెవిషంబు తియ్యబోదు
వెదురుబద్దలుచుట్టువేసి బిగించిన
కుక్కతోకవంక కుదురుబోదు
గీ. మంచిమాటలనెంత బోధించిచెప్ప
మడియరండక వగునంబు విడువబోదు
మదరిపువిఘాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల.

సీ. జన్నెరోగికిబట్టెజున్ను వేసినయట్లు
పిల్లినెత్తినవెన్న బెట్టినట్లు
కుక్కపోతుకునెయ్యికూడు వేసినయట్లు
చెడ్డజాతికివిద్య జెప్పినట్లు

సాతానినొసట విభూతిరాసినయట్లు
గూబదృష్టికి దివ్వెగూడినట్లు
ధనపిశాచికిసుదర్శనము గన్పడినట్లు
చలిచీమలకు ముగ్గుజల్లినట్లు
గీ. సురభిబడనిక పాముకుజూపినట్లు
దుష్టునకునీతి వెగటుగదోచినట్లు
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 13

సీ. దొరవద్దనెంతచౌదరుడైన తనమవ్వ
తాఁజెప్ప కార్యసాధకములేదు
రంభైన తనకుచకుంభముల్ ధనచేత
తాఁబట్టుకొన సుఖతరములేదు
తగవుతోనాపురందరుడైన దనప్రజ్ఞ
తాఁజెప్పుకొనిన బెత్తనములేదు
తనుజేయుపుణ్యమింతని యొరులతోఁజెప్ప
బ్రహ్మదేవునికైన ఫలము లేదు
గీ. కనుకనిపియెల్ల నొరులచేగానభువిని
తమసుశక్తిసుమంత్రి తంత్రములులేవు
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 14

సీ. దొరసొమ్ముదినికార్య సరణివచ్చినవేళ
పారిపోజూచిన బంటువాని
అగ్నిసాక్షిగనుబెండ్లాడిన తనయింతి
నేలకపరకాంత నెనయువాని

కబ్బములేసియు సత్కవిజనాళికి కల్గి
సంతసం బియ్యనట్టివాని
యిచ్చినదీవెనలియ్యక యత్యాశ
శోశ్లోప్రయాచకుండైనవాని
గీ. గట్టిముచ్చెలతోఁ బడగొట్టి విఱుగ
గట్టి పంపించవలయును గాలుపురికి
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 15

సీ. పతికిమోహములేని సతిజవ్వనంబేల
పరిమళింపని సుమప్రచయమేల
పండితకవివర్యులుండని సభయేల
శశిలేనినక్షత్రసమితియేల
పుత్రసంపదలేని పురుషునికలిమేల
కలహంసములులేని కొలనుయేల
శుకపికరవమొకించుకలేని వనమేల
రాజుపాలింపని రాజ్యమేల
గీ. రవి వికసనంబులేనట్టి దివసమేల
ధైర్యమొదవని వస్త్రాదుతనమదేల
మదరిపువిశాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 16

సీ. పరదళంబులగాంచి భయముచేనురికిన
రాజుగాడతడు గోరాజుగాని
ధర్మంబులకు విఘాతముసేయుమంత్రిశే
ఖరుడుగాడతడు సంకరుడుగాని

విద్యాప్రసంగముల్వీన రసజ్ఞతలేని
రసికులసభగాదు రచ్చగాని
పతితోడగలహించు పడుకొనియేడ్చెడి
దాలుగాదది యెఱ్ఱతేలుగాని
గీ. శాస్త్రములమించిపట్టి యాచారమైన
నిష్టగాదతనికి పెనుచేష్టగాని
మదరిపువిఘాల మునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 17
సీ. పూపొదలోదాగి పులియున్నరీతిని
మొగలిరేకునముండ్లు మొలచినట్లు
నందనవనములో నాగుబామున్నట్లు
చందురునకు నల్పుచెందినట్లు
సొగసైనవేమకు సెగరోగమున్నట్లు
మృగనాభిలోపిప్పి తగిలినట్లు
జలధిలోనవిషంబు సంభవంబయినట్లు
కమలాప్తునకుశని గల్గినట్లు
గీ. పద్మరాగమునకు బటలమేర్పడినట్లు
బుగ్గవాకిటి చుట్టబుట్టినట్లు
ధర్మవిధులైనరాజసంస్థానములను
జేరునొక్కొక్కచీవాట్ల మారిశుంఠ
మదరిపువిఘాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 18
సీ. మన్నించునరపతి మమతతప్పినవెన్క
నుత్తముడాభూమి నుండరాదు

పై విటుండొక్కఁ డేర్పడినట్టి కాంతపై
నెంతవాడైన నాసింపరాదు
అన్నదమ్ములతో కొట్లాడి మానసముని
ర్జింపకమును తామసింపరాదు
పగతుఁడు నెనరుగా భాషించినను వాని
నెయ్యంబుగొనిచను వియ్యరాదు

గీ. చెలులతో రాచకార్యముల్ చెప్పరాదు
పలువ మంత్రిన దొరకు పరువులేదు
మదరిపువిఘాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 19

సీ. నినుసదాహృత్కంజమున బాయకుండనా
ప్రహ్లాదునలెను నేర్పరినిగాను
ఏవేళ నిన్ను బూజించుచుండుటకునా
దృఢచిత్తుడైనట్టి ధ్రువుడగాను
సతతంబు నిన్ను సంస్తుతి సేయుచుండనా
వేశిరంబుల సర్పవిభుడగాను
నీవిశ్వరూపంబు సేవించుటకునహా
సాక్షముల్ గల్గు వాసవుడగాను

గీ. ఇట్టివారలకృపజూచు టెచ్చుగాదు
దేవనావంటిదీనుని బ్రోవవలయు
మదరిపువిఫాలమునిజనహృదయలోల
వేణుగోపాలభక్తసంత్రాణశీల. 20

రుక్మిణీకల్యాణము.

———:o:———

క. భూషణములు చెవులకు బుధ
తోషణము లనేకజన్మ దురితౌఘవిని
శ్శోషణములు మంగళతర
ఘోషణములు గరుడగమను గుణభాషణముల్. 1

సీ. ఏసీగుణములు కర్ణేంద్రియంబులు సోఁక
దేహతాపంబులు దీఱిపోవు
నేసీశుభాకార మీక్షింపఁ గన్నుల
కఖిలార్థలాభంబు గలుగుచుండు
నేనిచరణసేవ లేప్రొద్దుఁజేసిన
భువనోన్నతత్వంబుఁ బొందగలుగు
నేసీలసన్నామ మేప్రొద్దుభక్తిసోఁ
దడవినబంధసంతతులువాయు

తే. నట్టినీయందు నాచిత్త మనవరతము
నచ్చియున్నది నీయాన నానలేదు
కరుణఁజూడుము కంసారిఖలవిదారి
శ్రీయుతాకార మానినిచిత్తచోర. 2

మ. ఘనులాత్మీయతమోనివృత్తికొఱకై గౌరీశుమర్యాదనె
వ్వనిపాదాంబుజతోయమందుమును గన్వాంఛింతు రేనట్టినీ
యనుకంపన్విలసింపవేని వ్రతచర్యన్ నూరుజన్మంబులన్
నినుజింతించుచుప్రాణముల్విడచెద న్నిక్కంబు సర్వేశ్వరా. 3

సీ. ప్రాణేశ నీమంజుభాషలువినలేని
కర్ణరంధ్రంబుల కలిమియేల

పురుషరత్నమనీవు భోగింపఁగాలేని
తనులతవలని సౌందర్యమేల
భువనమోహననిన్నుఁ బొడఁగానఁగాలేని
చక్షురింద్రియముల సత్త్వమేల
దయిత నీయధరామృతం బానఁగాలేని
జిహ్వకుషలరస సిద్ధియేల
ఆ. నీరజాతనయన నీవనమాలికా
గంధమబ్బదేని ఘ్రాణమేల
ధన్యచరితనీకు దాస్యంబుసేయని
జన్మమేలయెన్ని జన్మములకు. 4

ఉ. నమ్మితి నామనంబున సనాతనులైన యుమామహేశులన్
మిమ్ముఁబురాణదంపతుల మేలుభజింతుఁగదమ్మమేటిపె
ద్దమ్మదయాంబురాశివిగ దమ్మహరింబతి జేయుమమ్మనిన్
నమ్మినవారి కెన్నఁడును నాశములేదుగదమ్మ యీశ్వరీ. 5

మ. కనియెన్ రుక్మిణిచంద్రమండలముఖుం గంఠీరవేంద్రావల
గ్నునవాంభోజదళాక్షుఁజారుతరవక్షున్ మేఘసంకాశ
దేహునగా రాతిగజేంద్రహస్తనిభబాహుం జక్రిబీతాంబరున్,
ఘనభూషాన్వితుఁగంబుకంఠువిజతయోత్కంఠున్ జగన్మోహనున్. 6

మత్తకోకిల. కల్లలేదని విన్నవించుటగాదు వల్లభయీతనిన్,
బ్రల్లదుం దెగఁజూచితేనియు భాగ్యవంతులమైతి
మే, మల్లుఁడయ్యెముకుందుఁ డీశ్వరుఁడంచు మోదితు
లైనమా, తల్లిదండ్రులు పుత్రశోకముఁ దాల్చిరిక్కడురీశ్వరా. 7

మత్తకోకిల. నిన్ను నీశ్వరు దేవదేవుని నిర్ణయింపఁగలేక యో
పన్నతామలకీర్తిశోభిత సర్వలోకశరణ్య మా

యన్నయీతఁడునేఁడు సేసెమహాపరాధము నీయడన్
నన్నుమన్ననచేసికావుమనాథ నాథ దయానిధీ. 8

శిఖినరసింహశతకము.

:0:

క. శ్రీయునుశుభమును విభవము
నాయువునారోగ్యమును మహాయశమునుమే
ధాయుక్తభాగ్యమును
వేయునుగృపసేయుమయ్య శిఖినరసింహా. 1

క. వెలయుఁగ సర్వదిగంతము
లలరఁగ సామ్రాజ్యయుక్తమైనయశశ్శ్రీ
లలనావరకరుణామృత
చెలువము దయసేయుమాకు శిఖినరసింహా 2

క. ఏనుగగుఱ్ఱముబీనుగు
మానుగబసవేశ్వరుండు మరిబాల్పరుగన్
సేనయుగొప్పగుమంటయు
శ్రీనాథాశుభములివియు శిఖినరసింహా. 3

క. నిండినకడవలురెండుఁగ
మెండుగజేపలునునుగల్గు మించినకావి
కొండనెగాజులసెట్టియు
చెందదు మరిదోషములను శిఖినరసింహా. 4

క. పోవద్దనబోనేయన
నేవచ్చెదనన్నయెడ కేగెదనన్నన్

బోవంగని చెరగొడిసిన
జీవములకు హానియుండు శిఖినరసింహా. 5

క. వినునూతకమగుసతివె
ల్లనిజడతల కొత్తకడవ విధవాసతియున్
బెనుగాలి ధూళియెదనెద
జనులకు పయినంబుతగదు శిఖినరసింహా. 6

క. బాపండొక్కడుకట్టెల
మోపునుముక్కిటియుమొండి
మొనసినపోగసం
తాపముజగడము గలిగిన
శ్రీపతిపై నంబుదగదు శిఖినరసింహా. 7

క. తలపట్టుబెట్టుతలయును
తలనూనె నెఱజడల తలవిరిదలయున్
నిలగనిపయనము బోయిన
జెలువము నెడబాసిచనును శిఖినరసింహా. 8

క. సిరులలరినశకునములకు
నెరయోజకులైన యశ్వినీదేవతలన్
గురుతరభక్తినుతించుచు
స్థిరవరసుభములొసగు శిఖినరసింహా. 9

క. పంచమహావాద్యంబులు
మిడచిరభేరీధ్వనులున మెరువడిశబ్దం
బంచిత శుభవాక్యములా
లించిన శుభశకునములగు శిఖినరసింహా. 10

ప్రయాణదినములు

—o—

క. విదియాంగారకమునజని
పడపడినలచక్రవర్తి బహుకష్టపడెన్
ముదమునబోయిన జనులకు
చిదిసినదేహంబులగును శిఖినరసింహా. 11

క. బలిచక్రవర్తి యంతటి
బలుఁడుఁ జెడిపోయెదదియు భార్గవపైనం
బున మానవులిల జెడరా
చెలువులు పరదేశమునను శిఖినరసింహా. 12

క. శ్రీరాముఁడుగష్టపడె
న్వారకచవితియును భానువారముగూడన్
నేరకపయనము జనినను
శ్రీరామా యితరులెంతశిఖినరసింహా. 13

క. పంచమి గురువారమువే
లెంచకజనియర్జునుండు నిలకష్టపడెఁ
మంచిదిననుచు బోయిన
జెంచులలోఁగలతు రవనిశిఖినరసింహా. 14

క. శనివారము షష్ఠినిజని
పనిబడరావణుఁడుచెడెను బంధుసహితుఁడై
మనుజులుచెడు టబ్బురమా
చినయోబళపురివిహారశిఖినరసింహా. 15

క. ధనసప్తమిందువారము
దారయంబని భార్గవుండుదోర్బలశక్తిఁ

సిరిబోవునాడెయితరుల
సిరులెన్నదృణంబుగాదె శిఖినరసింహా. 16

క. అష్టమి గురువారంబున
గష్టముబహుసేయబడిరికద పాండవులన్
నష్టంబగు పయనములను
శ్రేష్టంబనరాదు పనులుశిఖినరసింహా. 18

క. ఫలములు గాయలుబువ్వుల్
వెలయింతెయు గన్నెనడచు విప్రద్వయముల్
దెలుపన్నము బయనమును
జెలువగు శుభశకునములగు శిఖినరసింహా. 18

గౌళివాక్కు—అనగా బల్లిపలుకులు.

క. తలచుకపార్థనజేసిన
వలపలగౌళియును బలుకవలనగుశుభముల్
యిలపైనము కొరగాదట
చెలువగుశుభకార్యమందు శిఖినరసింహా. 19

క. దాపలపల్కిన సకలము
నాపదలకు పయనములకు నీతిశుభములన్
జూపరులకుదృష్టాంతము
శ్రీపతిపాదంబులాన శిఖినరసింహా. 20

క. పురిజొచ్చినప్పుడు
నరయగదాపలను పల్కనధిక ఫలంబౌ

వరశుభములు శ్రీఘ్రంబులు
శిరివరదానిజములివియు శిఖినరసింహా. 21

క. కుడిదిక్కుబలుకగార్యం
బెడనెడనాలస్యమగును యెదురుగబలుకన్
బడగొట్టినట్టుగార్యము
వెనువెనుకను బల్క శుభముశిఖినరసింహా. 22

క. తోరణగౌళియుబలికిన
నారూఢిగబంధుహిత ప్రియాంగనరాకల్
గోరినకోరికెలబ్బును
శ్రీరమణానిశ్చయంబు శిఖినరసింహా. 23

క. ధరపైనము ముడువరిగా
వరదక్షిణగౌళిబలుక వరశుభఫలముల్
నెరయోధుల పెండ్లిండ్లకు
సిరులలరగ పసిడివంట శిఖినరసింహా. 24

క. యెనిమిది దినములకొక్కటి
యెనిమిదిదిక్కులకు జాముతెనిదిఫలము
ల్వినుమొక్కదిక్కునకునగు
చినయోంబళిగిరివిహార శిఖినరసింహా. 25

క. భయములు చింతాహానియును
క్షయమునులాభంబు ధనముసంపదశుభమున్
నయముగ నెనిమిదిజాముల
జయమింద్రునిగౌళిఫలము శిఖినరసింహా. 26

క. రోదనము రణము భుక్తియు
జూదము వస్త్రంబుధనము శుభమునుయమున్

పాదుకకొని యగ్నిమూలను
శ్రీదయితానిత్యశుభము శిఖినరసింహా. 27

క. చుట్టములాభము క్రోధము
జెట్టునుమరణంబు చింతవిందుఁగ శుభముల్
గట్టిగ దక్షిణమునయు
చిట్టోబళగిరివిహార శిఖినరసింహా. 28

క. మరణము సంతోషముశుభ
పరిభయమసుభంబుహాని యర్ధముశ్రీలున్
ధరనైనిమిదిజాములకును
స్థిరముగనైతిఫలంబు శిఖినరసింహా. 29

క. ధనమునుచుట్టము లాభము
వినుమరణము శుభముచేటుత్తముశ్రీలున్
గనుగొనపడమటి గాలియు
చినియోబళగిరివిహార శిఖినరసింహా. 30

క. మేలునులాభము ధనములు
శ్రీలునువాహనము శుభములిచ్చును జయముల్
వాలాయము వాయవ్యము
శ్రీలోలాజాముగాలి శిఖినరసింహా. 31

క. చావునులాభము శుభమును
భావముమేల్వార్తసుఖము భయమునుజయము
న్నెవెరవున ధనపతిపయి
శ్రీవెలయగజాముగాలిశిఖినరసింహా. 32

క. గండముచిచ్చుసుఖము జయ
మండలపెండ్లిండ్లు లాభమతివెలుచేటుల్

ఖండితియాశాస్యంబున
చెందుము మాదోషములను శిఖినరసింహా. 33

పలుకఫలములు.

క. ఒకపల్కు దనకు నమ్మగు
వికటంబుగనంది రెండువినుజగడముమూ
డకటాజగడమునాలుగు శిగబట్టుపుజుమ్మియైదు శిఖినరసింహా. 34

క. ఆరైతే శ్రేయస్కర
మేరీతినిజగడమేను నెనిమిదమరణం
బారయుధన శుభఫలమగు
శ్రీరమణాతొమ్మిదింట శిఖినరసింహా. 35

క. పదిసంపద బహుగెలుపగు
పదునొక్కటచావు. నిజము పండ్రెండైతే
పదమూడు పలుకులైతే
చెదురును తానున్నతాతు శిఖినరసింహా. 36

క. మును పాండురాజ తనయులు
ననువగురాజ్యంబువిడచి యడవికిజనిరో
య్యానబదమూడగుపలుకుల
చినయోబళగిరివిహార శిఖినరసింహా. 37

క. పదునాల్గుమేలు పదిహే
న్వదలకసీతాంగనయును వడిచెరబోయెన్
పదినుగిటహా నామంతును
చెదరక నయబ్ధిదాటె శిఖినరసింహా. 38

క. శ్రీరాముఁడు సీతాశుభ
మారూఢిగవినిపదేను నటదండెత్తెన్
వారిధిగట్టెను శుభముగ
శ్రీరమణదశాష్టకమున శిఖినరసింహా. 39

క. నవదశకంబున రాముఁడు
జవమున రావణునిగెల్చె సమరజయుండై
భవునిత్రిపురము గెలిచెను
శివుఁడిరువదిపలుకులోదవ శిఖినరసింహా. 40

క. దరగాళితుమ్ము శకునము
నరయ నవగ్రహములందు నగునిజఫలముల్
దరగాళి ముష్టిప్రాతలు
చెరిసగమగు గొంతనిజము శిఖినరసింహా. 41

తుమ్ములక్షణము.

క. రెండుగ దుమ్మినఫలము
ఖండితముగ దుమ్మిచీదగామరణమగున్
మెండుగతుమ్ముచు నడచిన
చెందునుదోషములునరుల శిఖినరసింహా. 42

క. తుమ్ముచు దగ్గుచునడచిన
నెమ్మదిశయనించియుమియ నిజమగుబహురో
గమ్ములబాయనిజడిగా
జిమ్మును తుమ్ములఫలంబుశిఖినరసింహా. 43

క. లేచినమొసలిం జూచిన
దాచినబంగారుఫలము దరుణులనటఁ
జూచిన వీడ్వముజేసిన
శ్రీచతురాతుమ్ముఫలము శిఖినరసింహా. 44

క. ఇలగోకిన కడకేగిన
దలగోకినజింతసేయ దడబడజీదన్
బటుగష్టము దుమ్మినతరి
శిలలై సంగష్టపనును శిఖినరసింహా. 45

క. లేచినశుభమగు దుమ్ముచు
గూచుండినవిలకడౌను గొణుగుచునుండుఁ
బాదుగ జగడముజేసిన
శ్రీచతురాకార్యహాని శిఖినరసింహా. 46

క. ఇనుమును వెండియుముట్టిన
గనుకనిచెడుకార్యమ్ముల్లి గంచునుతామ్రముం
బనుజయము దుమ్ముచును హె
చ్చినదినంటక శుభమ్ము శిఖినరసింహా. 47

క. పసిబాలశిశువు లంజయు
పసగలబాలింతతుమ్ము బంగారుసుమీ
వెసమూల కుంటికుత మొస
సినబహుగార్యములశిద్ధి శిఖినరసింహా. 48

క. తోత్తునుగర్భిణి గొడ్డును
ముత్తైదువవిధవ గుడ్డిమోపరితుమ్ముఁ
గుత్తగమరణాంతము నీ
చిత్తము దయసేయుమయ్య శిఖినరసింహా. 49

క. చాకలిగాండ్లది చిప్పది
మూకదినెరుకలది మొండిముక్కటివారల్
యేకడదుమ్మిన దుఃఖము
చేకూడదు ఫలమొకింత శిఖనరసింహా. 50

క. నాలుగుపదముల జీవము
లాలోచనలవుడుపయన మానెనుఁదమ్ముల్
వాలాయము మరణాంతము
శ్రీలోలాదప్పదండ్రి శిఖనరసింహా. 51

భ ర్తృ హ రి శృం గా ర శ త క ము.

——:o:——

చ. చెలువపుఁదేటిలేనగవు చేతనుభావముచేత సిగ్గుచే
నలువగులీలచేత సుగుణంబులచేఁ గడఁగంటిచూపుచేఁ
గలహముచేతవిందులగు కందువమాటలచేనసూయచే
బెలుచననెంతవారి వలపింతురుకాంతలు పెక్కుభంగులన్ 1

ఉ. తమ్ములనేలు కన్నులు సుధానిధిఁబోలు మొగంబు మత్తభృం
గమ్ములగెల్చుకొప్పుకన కద్యుతిమీఱు మెఱుంగుకుంభికుం
భమ్ములనవ్వు గుబ్బచను బంతులుగొప్పపిఱుందు తేనియ
ల్చిమ్మెడు ముద్దుఁబల్కులును జేయనిసొమ్ములు సుందరాంగికిన్. 2

ఉ. ఇంచుకముద్దు లేనగవు లింపగునవ్య విలాససూక్తుల
భ్యంచితలోలదృష్టియు సవారుణ పల్లవమండలంబు ని
ర్మించు సలీలయానములు మేలుగ యౌవనలక్ష్మితోడ వ
ర్తించు మృగాక్షిచందము లతిప్రమదంబు ఘటింపఁజాలవే. 3

సీ. చూడంగఁ దగిన వస్తువులందు ఘనమెద్ది
తులలేక తగు వెలందుల మొగంబు
వలపు గైకొనఁదగు వానిలో నెయ్యది
మగువల వదనాబ్జమారుతంబు
వీనులకింపైన వానియం దెయ్యది
కోమలాంగుల ముద్దు గులుకుపలుకు
తనువు సోకిన సుఖంబొసఁగెడు నెయ్యది
మెలఁత సొబగైన మేనుదీవ
గీ. అతిమధురమెద్ది కాంతాధరామృతంబు
సరసజనులకు చింతింపఁజాలు నెద్ది
పువ్వుఁబోఁడుల వెలలేని జవ్వనంబు
వెలయు నెయ్యెడలఁ బడఁతుల విభ్రమములు. 4
చ. గొనబగు మేనఁ సంకుమద కుంకుమపంక మొసంగ సిబ్బెపుం
జనుఁగవ రత్నహారములు సారెపెనంగఁ బదాంబుజంబులన్
మొనసిన గిల్కుటందియల మ్రోఁత చెలంగ ననంగవైభవం
బెసయఁగఁ గుల్కు కల్కి సొబ గెవ్వనిఁ దావలపింప దిమ్మహిన్. 5
చ. అతివలఁ జూచి వీరబల లంచు వచించు మహాకవీంద్రు లు
ద్ధతవిపరీతవాదు లిది దబ్బర గాదు విలాసినీసమం
చితతరళాక్షిపాతములచే గెలువంబడి రింద్రముఖ్యులున్
ధృతి నటువంటివా రబల లేగతినైరి తలంచి చూడఁగన్. 6
చ. గరువపుఁ జన్నులుం బెళుకుఁ గన్నులు నిల్కడలేని కన్బొమల్
మురియుచు నెఱ్ఱఁబాఱు జిగి మోవియుఁ దాపముఁ జేయఁగాదగున్
స్మరలిఖితోరు భాగ్యలిపి జాలమనందగి మధ్యవర్తియై
పరఁగిన రోమరాజియును బాయక తాపముఁ జేయ నాయమే. 7

చ. సుదతిపయోధరంబులతిసుందరముల్ జఘనంబురమ్యమా
వదనముహృద్యమంచు జలవర్తనమేటికినీకుజిత్తమా
కదలకవానిపై దలపుకల్గినబున్నెము లాచరింపుమిం
పొదవలభించునేసుకృతయోగములేక సమీహితార్థముల్ 8

చ. కనఁదగునింత జవ్వనపు గల్మికిఁదావులు ప్రౌఢసంగమం
బునకు నుపక్రమక్రియలు పుష్పధనుర్జయ దానదక్షవా
ఙ్మనసిజచిత్తహారము ల వికారనిదానములైన కామినీ
జనులవిలాసకృత్యములు సంతతరమ్యతరంబు లెన్నఁగన్. 9

మ. ప్రణయశ్రీమధురంబు లుజ్జ్వలరస ప్రాచుర్యముల్ ప్రేమభూ
షణముల్ దర్శితహర్షముల్ రుచిర విశ్వాసార్ద్రముల్ ముగ్ధముల్
ఫణితిశ్రావ్యము లంగజప్రభవముల్ ప్రాణేశ్వరీనర్మభా
షణముల్ నామదిఁ గొల్లలాడెడి రహస్యక్రీడలందెప్పుడున్. 10

చ. విరహకృశాంగియైనఘనవేణి యొకర్తువనంబులోపలం
దరువులనీడలందనుచితంబుగ మాటికి విశ్రమించి బం
ధురగతిసంచరించెజనుదోయిని బయ్యెదకొంగు గేలదా
వెరవుగబూనియగ్గలపు వెన్నెలకాకదోలంగజేయుచున్. 11

ఉ. బాలికనన్నుఁగన్గొనని పట్టునదర్శనమాత్రమబ్బినం
జాలునటంచుఁగోరెమఱి చక్కఁగఁగన్నులనన్నుజూచిప్రో
యాలుకవుంగిలింపవలె నంచుదలఁచెఁదమింగవుంగిటన్
మేలుగఁజేర్చుకొన్నపిఱు మేనులునొక్కటిసేయగోరితిన్. 12

చ. తలపయిమాలతీకుసుమ దామమునెమ్మెయిఁ గుంకుమంబుతోఁ
గలసినకమ్మదావి విరిగందపుఁబూఁత వెడందఱొమ్మునం
దలికులనీలకుంతల మదాలసనీలసరోజాక్షియుం
గలుగుటనింద్రభోగమనఁగాఁ దగదేమఱివేఱెయున్నదే. 13

మ. ఆదిమితాదరంబుదద నంతరమంచితరాగమంతల
జ్జోదయరమ్యమంత శిథిలోద్యమమంత నితాంతవీర్యవి
చ్ఛేదముప్రేమపూరము విశేషవివిక్తవిహారమంతనా
హ్లాదకరాంగసంగముకుల ప్రమదాంశమల్పసౌఖ్యమే. 14

ఉ. అక్కఱవాఱిలిప్పవిడి యల్లలనాడఁగఁ గన్నుఁదామరల్
చక్కఁగ మోడ్చి చొక్కి పురుషాయిత సంజనిత శ్రమంబునం
జెక్కులఘర్మబిందువులు చిందఁగ విందొనరించు బోంట్లమే
లొక్కపుమోవితేనె చవిఁజూతురు భాగ్యముగల్గునేర్పరుల్. 15

చ. ఇదియుచితంబుగానిపని యిమ్మహిలో మగవారికెంతయున్
మదనసుఖాభిలాషములు మానకయున్కి జరాభరంబునం
గొదమమిటారిముద్దుచనుగుబ్బలఁజారిన వెన్కబోంట్లకున్
మదనసుఖంబుజీవితము మాన్పఁడు తామరచూలిజాణయే. 16

శా. ఆశాసాగరపారమేరికిని శక్యంబౌనె చేరంగ భో
గాశాయుక్తము జవ్వనంబుగళితం బైనన్ధనంబేల భా
త్రీశాయింటికిఁ బోదుమే ప్రియః వధూహృద్యోల్లసద్రూపరే
ఖాశోభాతిశయంబు దుర్భరజరాక్రాంతంబు గాకుండఁగన్. 17

చ. రతిపతిచేతివాలు ఘనరాగనివాసము నీతివైరిదు
ర్గతిశతదుఃఖమోహజని కారణముజ్జ్వల భోధతారకా
పతినిబిడాభ్రబృందము శుభప్రతిబంధము దోషసంఘసం
గతముగునేఁగి జవ్వనము కన్నజగంబున వేఱెయున్నదే. 18

ఉ. మారునికూర్మిచుట్టమున మంచితకేళిరస వారిదంబు శృం
గారమహీజనీరదము కంజముఖీజన దృక్చకోర రా
కారజనీశమండలము కాంతనభోమణి వార్ధియౌవనం
బారయఁజెందుచో వికృతి నందనివాఁడె కృతార్థుఁడిమ్మహిన్. 19

శా. గంగాధౌతశిలాతలంబు హరగోస్కంధప్రదేశాహతో
త్తుంగక్ష్మాజము సిద్ధసేవిత గుహాస్తోమంబు శీతాచలో
త్సంగంబుండఁగ నెవ్వఁడో పున్నృపపాదంబుల్ తలందాల్పసా
రంగేశాబవిలోచనల్ మనసిజాస్త్రంబుల్ సతుల్ లేనిచో. 20

చ. శిలమొనమూలముల్ చిదిమి చెన్నుగ నేణుకరీరకాంతిచే
లలితములై నదర్భకబళంబులు లేళ్ళకునిమ్ము కానలోఁ
గలితశుకాంగనావిపుల గండసుపాండురనాగవల్లికా
దళములఁగోళ్ళఁ ద్రుంచివని తాతతికైననొసంగుమిమ్ములన్. 21

ఉ. సారంబెక్కడలేకమిథ్యయగు సంసారంబు సన్మార్గముల్
పారంజూచిన రెండుపండితులకున్ బ్రహ్మానుసంధానయో
గారూఢత్వము రూపవద్యువతిరమ్యస్థూలమీనధ్వజా
గారన్యస్తకరారవింద కృతయోగ్యస్వర్గలీలాప్తియున్. 22

చ. కనుగొనయుక్తి యుక్తములు గానివిమాటలు వేయునేటికిన్
గొనబుగ రెండు మానవులకున్ భజనార్హములై నవస్తువుల్
వినుతనవీనచారు మద విభ్రమలాలస సుందరీజన
స్తనభరభిన్నమై యమరుయౌవనమున్ వనమున్ వసుంధరన్. 23

మ. మలభూయిష్టపుఁదోలుబొమ్మయగు కొమ్మంజూచివిద్వాంసుఁడుం
బులిసశ్రోణి మనోహరస్తనినవాంభోజాస్యనీలోత్పలా
క్షిలతాతన్వియటంచు మత్తుఁడగు హర్షించున్ రమించున్ బళి
బళియంచున్ వినుతించుమోహావికృతుల్ భావింపఁగాఁజిత్రముల్.

గీ. పడతియొక్కదాని విడిచియించుకయమృ
తంబులేదుభువి విషంబులేదు
అమృతలతాంగి యనురాగవతియైనఁ
గాకమెలఁగనేని గరళవల్లి. 25

మ. నరకద్వారము సాహసాకరము పుణ్యస్వర్గవిఘ్నంబు దు
స్తరమాయాశతపేటి దంభనిధి దోషస్థానమప్రత్యయో
త్కరసుక్షేత్రము కాలకూటమమృతాకారంబు స్త్రీయంత్రముఁ
ధరనెవ్వాఁడు సృజించెఁ బూరుషగళోద్బంధక్రియాపాశమున్. 26

చ. అలనెలకామినీవదనమై జనియింపఁగలేదు కల్వలున్
నెలఁతకుఁ గన్నులై యుసికి నిక్కముగాదు కడానిచేనొడల్
వలనుగఁ జేయలేదు కవివంచితమానసుఁడై వివేకియున్
మలమలినాంగనాతను సమాశ్రయుఁడై విహరించుచుండఁడే. 27

శా. రాకాకైరవమిత్రకాంతిహరమై రమ్యాధరోష్ఠామృతా
స్తోకంబై పిలసిల్లు మన్నెరమణీ శుంభన్ముఖాబ్జంబుకుం
బాకత్ప్రాజఫలంబగున్ రుచిరమై ప్రారంభకాలంబునం
గాకోలంబు తెఱంగునన్ నరుఁగుం గష్టంబొసంగుందుదిన్ 28

చ. చన్నులు చక్రవాజములు చక్కని మోముఁ గరంబులబ్జముల్
గన్నులు మీలు నాభిసుడి గాఢసితంబము సైకతంబుగా
నెన్నికఁ గన్నబోఁటియను నేటికి దన్వ్వలనున్న బాలమే
లెన్న భవాబ్ధిమజ్జనము దేమియుఁ గోరని వారికిమ్మహిన్. 29

గీ. ఒకనితోఁ గూడిభాషింతు రొక్కనరునిఁ
జూతురు విలాససంపద సొంపుగులుక
మఱియునొక్కనిఁ దలఁతురు మనసులోనఁ
గూర్చు ప్రియుఁడెవ్వఁడో ముద్దుగుమ్మలకును. 30

ఉ. చూపువిషంబు విభ్రమముసొంపు ఫణాఫలకంబుగా వధూ
రూపముఁ దాల్చి భోగికిని రూఢిగ దూరముగా దొలంగుమీ
దాపుగ సర్పదష్టునకు దప్పు విషంబు మహౌషధంబులం
బాపవధూభుజంగవిషభగ్నుని చెంతకుఁ బోరు మాంత్రికుల్ 31

ఉ. ఉంగముముట్టినానరుల నంట్వనివెజ్జులు ధర్మశీలురై
గరళనెక్కుడింతు రధికంబుగ నాయతమేచకోత్పల
స్ఫురణవహించివక్రగతి బూనినమానినిచూపుసోఁకినం
బురుషునకెందుమందులును బొందవుపొందరువెజ్జులెవ్వరున్. 32

చ. విడువకపుట్టుగ్రుడ్డునకు వృద్ధశరీరికిఁ గుష్ఠురోగికిన్
జడునకుజాతిహీనునకు జారునిజాంగములొక్కరూకకై
కడువడినిచ్చువారిగుణ కల్పలతల్ పదళించుకత్తులం
బడువుఁబడంతులందనదు భావముజేర్చునెవ్వఁడేనియున్ 33

చ. కలదుగదాసుధారసము కంజదళాక్షులముద్దుఁబల్కులన్
వెలయుఁగదా హాలాహలము వీగలచిత్తమునందుఁగావునన్
బలుమఱుఁబల్లవాధరముఁ బానమొనర్తురు నిందువేషకన్
బలితపుఱొమ్ముముష్టితలఁ బాతకులం బ్రహరింతురెంతయున్ 34

చ. కలికిమెఱుంగువాలుఁదెలి గన్నులుపన్నుఁగొనునేఁగపై
నలరెడుసద్విళీలతలు నంచితయావనదర్పలక్ష్మిచేఁ
గులికెడుసిబ్బపువ్వులుఁద గుబ్బలునుంగలమించుబోండ్లగూ
పులఁగనినిర్వికారులగు పూరుషులేకృతకృత్యులిద్ధరన్. 35

ఉ. మానినియేలచిమ్మెదవు మాపయిమంథరదృష్టిపాతమున్
మానుమునీశ్రమంబువిఫ లంబిదివింతలమైతిమిద్ధరన్
మానుగజవ్వనంబడఁగె మానసవృత్తినసంబుఁగోరున
జ్ఞానమునష్టమయ్యెయవ సంబుగఁజూచెదమెల్లలోకమున్. 36

ఉ. నీలసరోజపత్రకమ నీయవిఘాహరణ ప్రవీణదృ
గ్జాలములీలతాంగి వెదచల్లెదునాపయినేమి గోరెనో
మాతూలెసమస్తమోహవికృతుల్ రతివల్లభభిల్లభల్లసూ
జ్వాలలడంగెమాకుదవవైఖరి మానదుబోటినేటికిన్. 37

మ. మనసింపొందఁగ ధీరులార కరుణామైత్రీమనీషాక్షమా
వనితాసంగమ మాచరింపుఁ డెపుడున్ భామాసుఖంబస్థిరం
బని వర్జింపుఁడు హారరమ్య కుచముల్ ప్రాంచచ్ఛ్రోణీమేఖలా
ధ్వనితాలంబినితంబముల్ నరకబాధల్ మాన్పి రక్షించునే. 38

చ. నిగమసుభాషితాభ్యసన నిష్ఠలుగల్గిన యట్టిపండితుల్
మగువలపొందు నింద్యమని మాటికివార్తలు జెప్పనేర్పరుల్
జగమున నెవ్వఁడోపు విలసత్కురువింద మణిప్రభాధగ
ద్ధగితకలావరమ్య వనితాజఘనంబుఁ బరిత్యజింపఁగాన్ 39

గీ. శాస్త్రవిదుఁడైన బుధుఁడైన సనయుఁడైన
సద్గతికిఁబోవుటరిది సంసారసరణి
యమపురద్వారముల కవాటములఁగుంచి
కలునుబలెవిప్పుచున్నవి కలికిబొమలు. 40

చ. కరముకృశించికాల్వఁదిగి కన్నులుగానకపుచ్ఛహీనమై
పురుగులుగ్రమ్ముచున్నవ్రణపుంజము మేనలమంగనాఁకటం
బరవశమైటీముఖ కపాలగళంబగుకుక్కపెంటితో
నరిగెనుఁగూళజంతులనైన వధించు మనోజుఁడక్కటా. 41

చ. స్మరునకుసర్వలోకజయ సంపదలీయఁగఁజాలుప్రౌఢలం
దరుణులందనీయుట నధర్ములుగొందఱుమానవుల్ దిగం
బరులునుబ్రహ్మచారులుఁగ పాలకపాణులుచండహస్తులై
దిరుగుచునున్నవారు రతిదేవునిమీఁటినభోగమబ్బునే. 42

చ. వనదళవాతముల్మెసవువారు పరాశరకౌశికాదులా
ఘనులునుసుందరీజనుల గన్గొనిమోహితచిత్తులైరి హె
చ్చినఘృతపాయసాన్నము భుజించెడివారలకున్మనోజయం
బు నెగడునేనివింధ్యము సముద్రజలంబుల తేలియాడదే. 43

గీ. అంగజునిగంధసింధురం బనఁగఁబరగు
మలయజసుగంధిమలయాద్రి మారుతంబు
మలయ దెందాఁక సందాఁక మానవతుల
మానసంబులనెలకొని మానమమరు. 44

చ. అతిసితచందనార్ద్రరుచిరాంగులు భామినులున్ సుగంధసం
గతమగుమందమారుతముఁ గౌముదియున్ జలయంత్రగేహము
న్నతశుచిసౌధభాగము ఘనంబగువాసనఁబూనుపుష్పసం
తతియుమదంబు దర్పకుని దర్పముఁబెంపుఁజేయువేసవిన్. 45

ఉ. కమ్మనిదండలున్ సురఁటి గాడ్పులు వెన్నెలయుంబరాగపు
జమ్మనుమంచిగంధమును సన్నపువల్వలు శీధుపానముం
దమ్మికొలంకు మేడయును దామరసాక్షులసంగ నొప్పుభో
గమ్ములు పుణ్యవంతులకుఁ లభింపవటండ్రు వేసవిన్. 46

చ. ఘనతిమిరంబు సూదికవకాశమొసంగమి మీఁదవారిద
స్వనములమిన్ను పిక్కటిల్ల వారికణంబులు రాలుచుండఁగాఁ
గనకపురేఖలందెగడు కాఱుమెరుంగులు జారకామినీ
జనములకున్ ముదంబును విషాదమునుం బ్రకటించెఁ బ్రావలన్. 47

ఉ. కేరుచు మేడనుండి వెలికింజనశక్యముగాక యుండెనా
సారముచేతశీతమున జవ్వనికౌఁగిలి గల్గెశీకరో
దారసమీరణంబు సురతశ్రమవారణమయ్యె దుర్దినం
బారయునయ్యెడన్ సుదినమయ్యెఁ గృతార్థులకంగనారతిన్. 48

చ. ప్రియముగ రేసగంబునిమిరించి నితాంతరతాంతవిహ్వలుం
డయిదగఁజెంది యాసవమదాలసుఁడై రతిఖిన్నకామినీ
శయమునఁగర్కరీగళిత చంద్రవిభాచ్ఛశరజ్జలంబులా
రయఁగృతపుణ్యుఁడింపెసఁగఁ ద్రాగుసుహాసిత సౌధసీమలన్. 49

ఉ. చెక్కులు ముద్దుఁగొంచు ముఖసీమను సీత్కృతులన్ ఘటించుచుం
జక్కని చన్నవంబుల కజాలములన్ మొలపించుచుం గటిం
జెక్కిన చేలముం దొలఁగఁ జేయుచు శైశిరమారుతంబు లిం
పెక్కఁగ గాంతలందు విట కృత్యముఁ బూని చరించు నత్తరిన్. 50

సంపగిమన్న శతకము.

క. శ్రీమానినీమనోహర
సోమార్క విశాలనేత్ర సురనుతగాత్రా
దామోదరనీలమణి
శ్యామా నను బ్రోవుమన్న సంపగిమన్నా. 1

క. పరమానంద యతీంద్రుడ
పరిపూర్ణుడవైన నీదు భక్తుడ నెలమిన్
విరచించెద నొకశతకము
శరణాగతసుప్రసన్న సంపగిమన్నా. 2

క. తాటాకులలో వ్రాసిన
మాటల నామూర్తిపాటి మర్మము తెలియన్
సూటైన రాజయోగము
సాటౌనా యెచట నున్న సంపగిమన్నా. 3

క. గాము వలె సంచరించిన
బాము వలెన్ గుహల నున్న బంధము దెగునా
దీమొరిగి పరుల గలసెడి
సామర్థ్యము గూడకున్న సంపగిమన్నా. 4

క. మాయనగా వేఱేయొక
తోయములేదయ్య తన్నుదోచని చోటే
మాయతను దోచితే చూ
చాయంజెడిపోవునన్న సంపగిమన్న. 5

క. మండితపూర్ణసుధాకర
మండలశతకోటికాంతి మహనీయుండై
నిండితనలోనయోగి ప్ర
చండగతిఁ వెల్గునన్న సంపగిమన్న. 6

క. మాయాయోగ తపంబులు
నాయాసముతోడఁజేయ నబ్బునె తత్వం
బాయెన్ని కేలపెట్టఁ
జాయలనాసుపరిసన్న సంపగిమన్న. 7

క. పేరెకొను మంత్రవాదము
ఘోరంబది కుక్క నోటి పాతై రోతై
పూరై యూరై దూరై
జారగవలెనువ్రనన్న సంపగిమన్నా. 8

క. బూటకములు వేషంబులు
నాటకములు మంత్రతంత్రనటనలుమిథ్యా
పేటికములు యోగికి జం
ఝాటములవియేలనన్న సంపగిమన్నా. 9

క. అభ్యుదయంబుగ నీయో
గాభ్యాసము సేయవలయు నతులితలీలఁ
లభ్యంగూడ నుచిదాత్ముఁడు
సభ్యులకదిమార్గమన్న సంపగిమన్న. 10

క. వ్యక్తావ్యక్త పదంబట
ముక్తట గురుసేవతనకు మునులేదటయే
యుక్తిని గనుగొనవచ్చున
శక్తులకును సుప్రసన్న సంపగిమన్న. 11

క. భావమునన్ గననేరని
జీవులకిదిబీరకాయ చిక్కగుదెలియం
గావశమాసద్గురు దీ
క్షావిధియొనగూడకున్న సంపగిమన్న. 12

క. బోధింపతగిన గురువుల
శోధించితదంఘ్రిఁజేరి సుస్థిరమతివై
యాధార నిరాధారము
సాధించినముక్తుడన్న సంపగిమన్న. 13

క. సాధింపగ నిరతులకుఁ
బోధింపగనేర్పుగలుగు పుణ్యాత్ములయా
యీధరగలరొకకొందరు
సాధారణవిబుధులెన్న సంపగిమన్న. 14

క. అనుభవమెరుగని గురుచే
వినునతనికిసంశయంబు వీడునెచిత్రా
ర్కునివలనతమము బాయునె
సనకాదిమునిప్రసన్న సంపగిమన్న. 15

క. గురువట యెవరికిగురువో
హరిహరితనుదెలియలేని యాతడుగురువా
గురువనగసిగ్గుగాదా
శరణాగతసుప్రసన్న సంపగిమన్న. 16

క. బూటకపుయోగి నెఱుగక
పాటింతురుడబ్బుఁజూచి పసలేకుంటే
తాటోటని జగమెల్లను
చాటింతురు లోకులెల్లసంపగిమన్నా. 17

క. కల్లయగు జ్ఞానమేలా
చెల్లుబకాసెచటనైన చెల్లునికానే
తెల్లముగ దెల్పు నాతఁడు
సల్లలితజ్ఞానియెన్న సంపగిమన్నా. 18

క. గాఁడిదెవలె బూడిదెచె
ల్లాడుచుకొక్కెరయుబోలిధ్యానముజేసి యూ
గడపుకపటయోగుల
జాడలుఘనునెంచవన్న సంపగిమన్నా. 19

క. పీఠానగను గురుడేలా
గాడిదెవాలంబుబట్టి కావేగిరమా
గూడునెగుండెలు పగులగ
ఝాడించదేహమ్మురన్న సంపగిమన్నా. 20

క. అంగాబెరుగరు ముక్తికి
రంగెరుగరు కపటధూర్తరావణవేషుల్
దొంగలగురువుల వారల
సంగతినుద్భోధలెన్న సంపగిమన్నా. 21

క. వచ్చినదానవెంబడి
విచ్చలవిడియోగిగురువు విహరించివా
డెచ్చట నేక్రియజేసిన
నచ్చిన్నయమువంటువన్న సంపగిమన్నా. 22

క. విత్తమదమత్తులాయత
చిత్తభ్రమలెరుగలేరు చిత్పురుషునిదా
నుత్తముఁడితఁడని సన్ముని
సత్తముఁడే యెరుఁగువన్న సంపఁగిమన్నా. 23

క. తనవాసన యెట్లుండిన
ఘనయోగికిబంధస్ఫూర్తి గానేరదు వా
డనుభవము కతన నిత్యా
సనుఁడై మఱిపుట్టఁడన్న సంపఁగిమన్నా. 24

క. క్రమమున సుఖదుఃఖములు
కమలిసనుతి నిందలాదిగా గలిగిన దూ
యమివర్యుఁడన్ని క్రియలన్
సముఁడై వర్తించునన్న సంపఁగిమన్నా. 25

క. తలకొని దుఃఖము రానీ
వలనొప్పఁగ నిత్యసుఖము వచ్చిన రానీ
నలుకువను బడని మనుజుఁడు
చెలియింపనుబోధగన్న సంపఁగిమన్నా. 26

క. చాలాలోకులు నగనీ
వాలాయము కీడుమేలు వచ్చిన రానీ
యేలాగైనను పురుషుఁడు
జాలింబడఁడాత్మగన్న సంపఁగిమన్నా. 27

క. బాలుఁడుగానీ భోగస్త్రీ
లోలుఁడుగాని విషయశీలుఁడుగానీ
మేలైనబోధ గలిగిన
చాలా దెమటిముక్తిగన్న సంపఁగిమన్నా. 28

క. విత్తపరాయణుడైనా
మత్తచకోరాక్షులందు మగ్నుండైనా
నుత్తమ పురుషుడెకాడా
సత్తామాత్రంబుగన్న సంపగిమన్నా. 29

క. పంచావస్థసదగిలియు
పంచావస్థలనుగడచు ప్రాజ్ఞుండు జగ
ద్వంచకుడై లోకులవలె
సంచారము సేయుచున్న సంపగిమన్నా. 30

క. ఒప్పలరనాత్మ సుఖముగ
తెప్పందేలేటియోగి దెలియకతమలో
సత్పురుషునిగని కర్మలు
చప్పనగాజూతురన్న సంపగిమన్నా. 31

క. నిత్యా నిత్యంబెరుగక
నిత్యముచేపట్టుబుధుల నిందించినచో
మృత్యువుపాలౌమర్త్యుడు
సత్యంబిది వినగదన్న సంపగిమన్నా. 32

క. ఉరెరిగిన బాపనికి
వారకజన్నిదము జూపవలెనాతజ్ఞుం
డేరీతినున్ననిప్పుం
పారనిఘనులెంతురన్న సంపగిమన్నా. 33

క. అద్వైతభావమెరుగక
విద్వాంసుల మనుచునాత్మ వేత్తలవలెనే
యద్వాతద్వము లాడుచు
సద్వర్తనమెంచరన్న సంపగిమన్నా. 34

క. వదలరువిషయము లెచటను
మొదలెఱుఁగజనులకడల మిథ్యాజ్ఞానుల్
చదివితిమని ప్రాజ్ఞులతో
చదువులు పచరింతురన్న సంపగిమన్న. 35

క. జడివాన గురిసినట్లన్
విడువకవాదింతురాత్మవేత్తలమనుచున్
కుడియెడ మెఱుఁగనిమాటల
జడమతులగు కొందరన్న సంపగిమన్న. 36

క. కొందఱు యోగంబనఁగా
కొందఱుజ్ఞానంబనంగ కొంద ఱఖండా
నందంబనంగ నందుల
సందేహము దీఱదన్న సంపగిమన్న. 37

క. తుదమొదలెఱుగక బ్రహ్మం
బిదియని మెఱుగంగలేక యేర్పడసభలన్
వదరుచుతిరిగే కొయ్యల
చదువులపసలెన్న సున్న సంపగిమన్నా. 38

క. దేహము తానై తేమరి
దేహముతోఁగూడ గాలి తేనేనిజమా
దేహాత్మవాది మాటలు
సాహసములు బొంకులన్న సంపగిమన్న. 39

క. సన్న్యాసులమని శాస్త్రీ
సన్న్యాసముజేయనందు ఫలమేమి మన
స్సన్న్యాసము దొరకొనమిన్
సన్న్యాసము గూడదన్న సంపగిమన్న. 40

క. వాదులనడచే పెద్దల
గాదనగానేలవట్టి కలహంబింతే
ఖేదంబని చాలించిన
సాదరమతిజాణఁడన్న సంపఁగిమన్నా. 41

క. వాదములనగా శాస్త్ర వి
వాదంబులు యంత్రతంత్ర వాదంబులునున్
జూదము మేదిని మొత్తురె
సాదరమతులెవ్వరన్న సంపఁగిమన్నా. 42

క. చేతోగతినెరిగిన వా
రేతీరునవిధినిషేధ మెరుగకయున్నన్
జూతురుసమరస భావన
చాతుర్యధురీణులెన్న సంపఁగిమన్నా. 43

క. ఎప్పుడుకర్మముజేసే
యప్పురుషుడుతన్నుగన్న యదిచాలించున్
చప్పిడిగా దానోటికి
చప్పనియాపిప్పిదన్న సంపఁగిమన్నా. 44

క. సూతకమువచ్చె ననుచును
నాతలపదినాళ్ళుజపి సంతనె తెగువా
సూతకమే కాదాతన
జాతకమే యరిగికొన్న సంపఁగిమన్నా. 45

క. కలలోనొక్కఁడు పులిగని
పులిచేనొక్కటగనుచుతాను పులియునుబొంకా
కలవలెనే జగమెల్లను
లలితభక్తిపరిసన్న సంపఁగిమన్నా. 46

క. తనమనసే తానాయెను
తనమనసే తన్ను దెలియ తత్వంబయ్యెన్
మనసుకు మనసేసాక్షియు
సనకాదిమునిప్రసన్న సంపగిమన్నా. 47

క. మనసే జీవుండనగను
మనసే తనచేష్టలుడుగ మఱితత్వముగున్
మనసుగలవాడె ముక్తుడు
సనకాదిమునిప్రసన్న సంపగిమన్నా. 48

క. సత్తనబరగును పురుషుడు
సత్తంగాప్రకృతిదోచి సమసెటికతనన్
సత్తునకేనిత్యత్వము
సత్తునకది కూడదన్నా సంపగిమన్నా. 49

క. లక్షణమెరుగని యోగిప
లక్షణమగు నతనిమాట లవిస్లురువుల్
దక్షతనంతర్దృష్టి వి
చక్షణుడాకానున్నా సంపగిమన్నా. 50

క. సృష్టపదార్థంబగు నీ
సృష్టిని నుపసంహరించి చిన్మయునంత
ద్దృష్టినిగనవలె జనునక
స్పష్టతనంబేటికన్నా సంపగిమన్నా 51

క. చింతించియోగి మోక్షా
నంతసుఖంబొందువ చక్షురగ్రంబునదా
నంతర్దృష్టిని గనవలె
నంతతమునునాత్మగన్నా సంపగిమన్నా. 52

క. తనకనుభవంబు చదువుల
వినుకులనేలగలుగుననెడి వెఱ్ఱులుగలరా
యనుభవవేద్యము బ్రహ్మము
సనకాదిమునిప్రసన్న సంపఁగిమన్నా. 53

క. తెరచీతెరవని కన్నులు
మఱచీమఱువనితలంపు ప్రాన్పుమేమున్
పరముచిదాకాశస్థితి
చరితార్థుఁడనిలుచునన్న సంపఁగిమన్నా. 54

క. నలుగురునడిచే త్రోవను
బలిమైలోకంబునడుచు ప్రాజ్ఞుండై తే
నలుగురు నడువని త్రోవను
చలియింపకనడచునన్న సంపఁగిమన్నా. 55

క. మనసెక్కడ మాయెక్కడ
తనువెక్కడఁగన స్వారు తత్త్వములెచటన్
ఘనరాజయోగములవడు
జనకాదానుప్రసన్న సంపఁగిమన్నా. 56

క. మిక్కిలిసంసారైతే
యెక్కడియోగమురుచిచ్చు నెక్కుడుశైత్యం
బెక్కిననోటికిచేదవు
చక్కెరపాకిదిన్నైన సంపఁగిమన్నా. 57

క. పందలగుచెనటి మనుజుల
కందంబగు రాజయోగమలవడనేలా
పందులకును గాడిదెలకు
చందనగుణమేటికన్న సంపఁగిమన్నా. 58

క. ఇప్పుడప్పులందనేరని
మెప్పులకును దెలుపవశమె ముందరగానే
తప్పులుపట్టుచు మరిచే
చప్పట్టిడినగుదురన్న సంపగిమన్నా. 59

క. కనుచెదర మనసుజెదరుం గనుజెదరం
సుఖము జెదరు గాలియుజెదరుం
గనుజెదరక గనుగొనవలె
సనకాదిముని ప్రసన్న సంపగిమన్నా. 60

క. ముందువెనుకెరుగ కాటల
సందడిబడి మోక్షసుఖము సాధింపనియా
పందల బ్రతుకులుయికనే
చందంబో మెఱుగమన్న సంపగిమన్నా. 61

క. శోధింపరు తత్వజ్ఞుల
నీధర తమతోటిసరికి నీదుర్మనుజుల్
మేధావంతులు పెద్దలు
సాధువులనియెచటనున్న సంపగిమన్నా. 62

క. కీలెరిగి జీవపదముల
నోలింసమగసముచేసి యోగానందుల్
బోలోన్మత్తపిశాచుల
చాలుగవర్తింతురన్న సంపగిమన్నా. 63

క. పాపపువాసన విషయము
కాపాడుచు రాగనరుడు గడువగగలడా
యేపట్టునగు హెల్యాదర
చాలప్యముమానదన్న సంపగిమన్నా. 64

క. వెక్కసముండు మనుజుల
మక్కువతోఁ బుద్ధిజెప్పి మాన్పగగలరా
కుక్కలతోఁకలుగట్టిన
చక్కనగాదీరవన్న నంపగిమన్న.

మూడవభాగము సంపూర్ణము.

శ్రీ సత్యానంద ప్రెస్, ఇన్నీసుపేట, రాజమండ్రి.